నవతెలంగాణ
మహబూబ్‌నగర్
1
మంగళవారం | జూన్ 25, 2024 | www.navatelangana.com

తహసీల్దార్ కార్యాలయంలో ఆర్డీఓ విచారణ



బాలానగర్ : బాలానగర్ మండల తహసీల్దార్ కార్యాలయంలో ఆదివారం సెలవు దినంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ వెంకట్ రెడ్డి పదవి విరమణ పొందిన ఉద్యోగితో ఎలా విధులు నిర్వహిస్తారని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి మండి పడ్డారు. వెంకట్ రెడ్డి ని బదిలీ చేస్తారా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా చేయాలా ? దీప్తి కలెక్టర్ తో ఫోన్లో మాట్లాడిన ఎమ్మెల్యే.స్పందించిన మహబూబ్‌నగర్ రెవెన్యూ డివిజనల్ అధికారి నవీన్ కుమార్ సోమవారం మండల తహసీల్దార్ కార్యాలయానికి వచ్చి విచారణ జరిపారు. కంప్యూటర్ సిస్టన్ని పంచనామా రిపోర్టులను పరిశీలించారు.ఆయన మాట్లాడుతూ ధరణిలో పనులు జరగ నందున జూన్ రెండవ తేదీ నుండి సెలవురోజుల్లో అధికారులు విధులు నిర్వహించాలని జిల్లా అధికారుల నుంచి ఆదేశాలు ఉన్నాయని ఆర్డీఓ అన్నారు.విచారణ అనంతరం పూర్తి సమాచారం ఇస్తానని ఆర్డీఓ అన్నారు. తహసీల్దార్ శ్రీనివాసరెడ్డి. ఉప తహసీల్దార్ లికిత రెడ్డి ఉన్నారు.

రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కకు ఘన స్వాగతం

నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి



రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు మల్లు భట్టి విక్రమార్క శ్రీశైలం విద్యుత్ జల కేంద్రంలో అధికారులతో సమావేశం నిర్వహించేందుకు నాగర్ కర్నూల్ జిల్లాకు తొలిసారిగా విచ్చేసినందున నాగర్ కర్నూల్ జిల్లా మన్ననూర్ వనమాలిక గెస్ట్ హౌస్ వద్ద పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. డిప్యూటీ సీఎంకు జిల్లా మంత్రి జూపల్లి కృష్ణారావు, జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్, జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్, స్థానిక శాసనసభ్యులు డాక్టర్ వంశీకృష్ణ, నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి, కల్వకుర్తి శాసనసభ్యులు, కసిరెడ్డి నారాయణరెడ్డి, మహబూబ్ నగర్ ఎమ్మెల్యే ఎన్నం శ్రీనివాస్ రెడ్డి, వనపర్తి ఎమ్మెల్యే తూడి మెఘారెడ్డి, డిఎఫ్ఓ రోహిత్ గోపిడి, అచ్చంపేట ఆర్డీఓ మాధవి అధికారులు పుష్పగుచ్చంతో ఆయనకు ఘన స్వాగతం పలికారు.

ప్రజావాణి దరఖాస్తులను పరిష్కరించాలి : కలెక్టర్



నవ తెలంగాణ- మహబూబ్‌నగర్

ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి అందిన అర్జీలను అత్యంత ప్రాధాన్యత నిచ్చి పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ బి. విజయేందిర బోయి సూచించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవనం(కలెక్టరేట్) సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ ప్రాంతాలకు చెందిన 109 మంది దరఖాస్తులు అందచేశారు. ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులపై ప్రత్యేక దృష్టి సారించి పరిష్క రించాలని అన్నారు. వివిధ శాఖల జిల్లా అధికారులు, మండలాల తహసిల్దార్ లతో మాట్లాడుతూ వారి పరిధిలోకి వచ్చిన దరఖాస్తులను వెంటనే జాప్యం లేకుండా పరిష్కరించాలని అన్నారు.కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్,రెవెన్యూ అదనపు కలెక్టర్ ఎస్.మోహన్ రావు,జిల్లా రెవెన్యూ అధికారి .రవి కుమార్,జడ్పీసీఈ.ఓ రాఘవేందర్ రావు,సంబంధిత జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

నాణ్యమైన పోలీసు వ్యవస్థను ప్రజలకు అందిస్తాం : ఎస్పీ



నవతెలంగాణ- మహబూబ్ నగర్

నాణ్యమైన పోలీసు వ్యవస్థను జిల్లా ప్రజలకు అందించి పోలీసుల గౌరవం మరింత పెంచే విధంగా కృషి చేస్తామని జిల్లా ఎస్పీ డి.జానకి, అన్నారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలములో ప్రజా పిర్యాదులలో భాగంగా, జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి పిర్యాదుదారులు హాజరై సమస్యలను ఎస్పీ కి అర్జిలను సమర్పించారు, వారి సమస్యలను తెలుసుకొని సంబంధిత పోలీసు అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి ఫిర్యాదు దారులకు సత్వరమే న్యాయం చేయాలని ఆదేశించారు. సామాన్య ప్రజలకు పోలీసు అండగా ఉండాలని, శాంతి భద్రతలను విఘాతం కల్గించే వారిపట్ల కఠినంగా చట్టరీత్యా చర్యలుంటాయన్నారు. చట్టాన్ని ఎవరు కూడా చేతుల్లోకి తీసుకోకూడదు, చట్ట వ్యతిరేక చర్యలకు, భూ కబ్జాలకు పాల్పడితే చట్ట పరంగా చర్యలుంటాయి, అవసరమైతే పీడీ యాక్ట్ నమోదు చేస్తామన్నారు. సోషల్ మీడియాలో వదంతులు సృష్టించినా, మాత కల్లోలాలు సృష్టించలని ప్రయత్నించినా ఆక్ట్ ప్రకారం చర్యలుంటాయి అని అన్నారు. పోలీసుల సహాయం కావాలనుకున్నా వారు 100 కి డయాల్ చేయడం లేదా మీ దగ్గరలోని పోలీసు స్టేషన్ లో దరఖాస్తు చేసుకోవడం లేదా జిల్లా పోలీస్ కంట్రోల్ రూం నెంబర్ 8712659360 మరియు మహిళలు/ మహిళా విద్యార్థులు షి టీమ్ 8712659365 కి కాల్ చేసి తమ తమ సమస్యలని విన్నపించుకోవాలని పేర్కొన్నారు.

పాఠశాలలో గన్ షాట్ ప్రారంభం



నవతెలంగాణ- బాలానగర్

బాలానగర్ మండల కేంద్రం లో బాలికల గురుకులరెడ్డెన్సియల్ పాఠశాల కళాశాలలో గన్ షాట్ కార్యక్రమాన్ని సోమవారంప్రారంభించిన జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి కార్యక్రమంలో పాల్గొన్న పాలమూరు జిల్లా ఓబీసీ చైర్మన్ తిరుపతి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శంకర్ నాయక్ వెంకటేశ్వర రెడ్డి. వెంకట్ రెడ్డి. జడ్చర్ల నియోజకవర్గం బాలానగర్ మండల కేంద్రం లోని బాలికల పాఠశాల కళాశాలలో జన నేత అనిరుధ్ రెడ్డి గ పర్యటించారు.వారు సోమవారం గన్ షాట్ కార్యక్రమాన్ని ప్రారం భించారు. కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలన లో విద్య కు పెద్ద పీట వేసింది ప్రభుత్వం.బాలానగర్ బాలికల హాస్టల్ విద్యార్థులు చదువులతో పాటు క్రీడల్లో కూడా జాతీయ మరియు అంతర్జాతీయ స్థాయి లో రాణిస్తున్నారు అని ఇట్టి విషయాన్ని గమనించి ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి గతం లో ఇక్కడి పిల్లలకు హాకీ గ్రౌండ్,కిట్ అందించారని ఓబీసీ జిల్లా చైర్మన్ తిరుపతి గుర్తుచేశారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. పాఠశాల ప్రిన్సిపాల్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఎస్పీని కలిసిన మండల అధ్యక్షురాల్లు

నవతెలంగాణ- బాలానగర్

మహబూబ్‌నగర్ జిల్లాకు నూతనంగా పదవి బాధ్యతలు స్వీకరించిన జిల్లా ఎస్పీకి కలసి హృదయపూర్వకంగా సోమవారం బీజేపీ మండల అధ్యక్షురాలు కేతావత్ లక్ష్మి మహిళలకు సంబంధించిన పలు అంశాలను దృష్టికి తెచ్చారు. సానుకూలంగా స్పందించిన ఎస్పీకి ధన్యవాదములు తెలిపారు.

పోలీస్ స్టేషన్‌ను ఎస్పీ తనిఖీ

నవతెలంగాణ- బాలానగర్

బాలానగర్ మండల కేంద్రంలో గల జాతీయ రహదారిపై ఉన్న మహబూబ్‌నగర్‌కు ముఖద్వారం రక్షక భటునిలయాన్ని సోమవారం మహబూబ్‌నగర్ జిల్లా ఎస్పీ ధారావత్ జానకి తనిఖీ చేశారు.పలు రికార్డులను పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లా డుతూ ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తేవాలని ప్రజలను కోరారు. ట్రాఫిక్ సమస్యలు రాకుండా చూసుకోవాలని పోలీసులను ఆదేశించారు. ఎస్సై తిరుపాల్ ఉన్నారు.



గుట్టలు మాయం

కళ్లముందు గుట్టలు మాయం అవుతున్నాయి. ప్రాజెక్టుల కింది రాళ్లు కంకర మిషన్‌కు తరలిపోతున్నాయి. నల్లమట్టి ఇసుక ప్రయివేటు నిర్మాలాలకు అక్రమంగా తరలిస్తున్నారు. పట్టపగలు అక్రమంగా తరలిస్తున్నా... మైనింగ్ అధికారులకు ప్రజాప్రతినిధులకు ఏమాత్రం పట్టదు. సామాజిక కార్యకర్తలు, ప్రజలు ఎంత మొత్తకున్నా... అక్రమాలు ఆగడం లేదని ప్రజా సంఘాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. రాజకీయ నాయకుల ప్రమేయంతోనే అక్రమాలు జరుగుతున్నాయన్న చర్చ జోరుగా సాగుతోంది. మైనింగ్ అక్రమాల విషయంలో గత ప్రభుత్వాలకు మించి జగుతున్నాయనే విమర్శలు వస్తున్నాయి.

- కాల్వల రాయి కంకర మిషన్‌లకు
- ప్రయివేటు నిర్మాణాలకు తరలింపు
- మైనింగ్, రెవెన్యూ అధికారుల చోద్యం
- జోరుగా నల్లమట్టి, ఇసుక వ్యాపారం



నవతెలంగాణ -మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్ల సమీపంలో కిష్టంపల్లి దగ్గర ఉన్న రెండు గుట్టలు కళ్లముందే మాయం అవుతున్నాయి. సుమారు 10 ఏకరాలలో విస్తరించి ఉన్న కిష్టంపల్లి, ఎర్రగుట్టలు నేడు కనుమరుగు అవుతున్నాయి. నాగర్‌కర్నూల్ జడ్చర్ల ప్రధాన రహదారి మీద ఉన్న ఈ గుట్టలను తవ్వి పట్టపగులు మట్టి, రాళ్లను తరలిస్తున్నారు. నాగర్‌కర్నూల్ జిల్లా బిజనపల్లి మండలం వట్టెం గుట్ట నేడు పూర్తిగా ధ్వంసం చేశారు. తెలంగాణ తిరుగపతిగా పేరున్న వట్టెం కొండలను ధ్వంసం చేసి అక్కడ ఇళ్లను నిర్మిస్తున్నారు. పాలమూరు రంగారెడ్డి లిఫ్టు రిజర్వాయరులో ముంపుకు గురైన తండాల కోసం అక్కడ ఇండ్లను నిర్మాస్తున్నారు. ఎత్తైన కొండలు ధ్వంసమైయ్యాయి.తాగునీటి కోసం ఏర్పాటు చేసిన నీటి ట్యాంక్ సైతం నేడు కనుమరుగు అయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. తిమ్మాజీపేట మండలం పోతారెడ్డిపల్లి దగ్గర ఉన్న చారిత్రాత్మక గుట్ట సైతం నేడు రియల్ ఎస్టేట్ ప్రయివేటు నిర్మాణాలు చేసే వారి చేతిలో మాయం అవుతోంది. నాగర్‌కర్నూల్ జిల్లా తెలకపల్లి ,కల్వకుర్తి మండలాల పరిధిలో ఉన్న రామగిరి గుట్ట దాని సమీపాన సుమారు 6 వందల ఎకరాల భూములున్నాయి. 200 ఎకరాలకు పైగానే గుట్ట ఉంది. ఈ గుట్టను కొందరు ప్రయివేటు వ్యాపారస్తులు మట్టిని తరలిస్తూ..మాయం చేస్తున్నారు. రియల్ ఎస్టేట్ వారు సైతం భూమి చదును కోసం ఈ మట్టిని వాడుతున్నారు.



ఇప్పటికే 50 ఎకరాలకు పైగానే గుట్ట మట్టిని తరలించారు. ఈ పరిస్థితులను ఆపక పోతే రాబోయే కాలంలో గుట్ట కనుమరుగు అయ్యే అవకాశాలు ఉన్నాయని ప్రజా సంఘాల నాయకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

అక్రమాలు ఎన్నో

జిల్లాలో అధికారుల అలసత్వం వల్ల అనేక అక్రమాలు జరుగుతున్నాయి. ముఖ్యంగా ఇసుక వ్యాపారానికి అధికారులు నాయకుల అండదండలు పుష్కలంగా ఉన్నాయి. తాడూరు మండలం పొల్కార్, కల్వకుర్తి మండలం గుండూరు దగ్గర ఇసుక అక్రమాలకు అడ్డూ అదుపూ లేకుండా పోయింది. ఈ అక్రమాలకు స్థానిక ఎమ్మెల్యేల అండదండలు ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. కంసాన్‌పల్లి, పొతారెడ్డి, మిడ్జిల్, కోయిల్‌సాగర్, దేవరకద్ర అలంపూర్ ఇలా అనేక చోట్ల ఇసుకాసురులు అక్రమంగా తరలిస్తున్నారు. రిజార్వాయర్ల నిర్మాణం పేరుతో గత నాలుగు ఏళ్లుగా మట్టిని తీస్తున్నారు. లిప్టులు, కాల్వల కోసం తవ్వితే... వచ్చిన రాళ్లను కంకర మిషన్‌కు తరలిస్తున్నారు. నాగర్‌కర్నూల్ జిల్లా గుడిపల్లి దగ్గర ఉన్న పాలమూరు రంగారెడ్డి కాల్వలో తీసిన రాళ్లతో రెండు కంకర మిషన్‌లు నడుస్తున్నాయి. ఈకంకరతో బీటీ రోడ్లు, సిసి రోడ్లు వేసి లక్షలు సంపాదించుకుంటున్నారు. ఇక ఇటుక, బొగ్గు పేరుతో లక్షల విలువయిన కలప నాషనం కాల్చి వేస్తున్నారు. బూత్పూరు మండలం, జడ్చర్ల , మిడ్జిల్ దగ్గర కలపను అక్రమంగా కాల్చినా... అధికారులు ఏమాత్రం పట్టించుకోవడం లేదు.

పట్టించుకోని అధికారులు

జిల్లాలో ఇన్ని అక్రమాలు జరుగుతున్నా... అధికారులు ఏమాత్రం పట్టించుకోవడం లేదు. ఇసుక పట్టపగులు తరలిస్తున్నా... ఎంఆర్ఓ, మైనింగ్, పోలీసు వ్యవస్థ చూసీ చూడనట్లుగా వ్యవహరిస్తుంది. మైనింగ్ నిబంధనలకు వ్యతిరేకంగా జరుగుతన్న తవ్వకాల విషయంలో అధికారులు ఎందుకు అలసత్వం వహిస్తున్నారో తెలియడం లేదు. ఇసుక, మట్టి, కలప, కంకర, గుట్టల తవ్వకాలు అధికారులకు పూర్తిగా సమాచారం ఉన్నా... పట్టించుకోవడం లేదనే ఆరోపణలు ఉన్నాయి.

జీపీ సిబ్బందికి వేతనాలుచెల్లించాలి : సీఐటీయూ



నవ తెలంగాణ మహబూబ్ నగర్

జిల్లాలో వివిధ గ్రామపంచాయతీలో పనిచేస్తున్న కార్మికుల వేతనాలు వెంటనే చెల్లించాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి డిమాండ్ చేశారు. సోమవారం తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో కలెక్టరేట్ ముందు ధర్నా చేశారు. .దీనికి ముఖ్య అతిథులుగా సీఐటీయూ సీనియర్ నాయకులు కిల్లె గోపాల్, జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి లు హాజరై మాట్లాడుతూ గ్రామపంచా సిబ్బందికి నెలల తరబడి జీతాలు ఇవ్వకపోవడం దారుణం అన్నారు. ఊరిమురి కంతా, చెత్తాచెదారం ,చచ్చిన కళేబరాలను ఎత్తిపారేసి, నీళ్ల వదలడం, కరెంటును వేయడము తీయడము తదితర పనులు చేస్తున్న సిబ్బందికి ఆదాయాలున్న గ్రామపంచాయతీలోనూ, చిన్న గ్రామపం చాయతీ లోనూ ,కొత్తగా గ్రామ పంచాయతీగా రూపొందించిన తండాల్లోనూ గ్రాంట్స్ లేవనే పేరుతో జీతాలు ఇవ్వకపోవడాన్ని ప్రభుత్వ అధికారుల వైఖరిని తీవ్రంగా ఖండిస్తున్నా మన్నారు. ఇందులో సీఐటీయూ నాయకులు వర్ధగాలన్న, సత్తన్న, తిరుమలయ్య, రాజ్‌కుమార్, ఆంజనేయులు, పుట్ట ఆంజనేయులు మాట్లాడుతూ గ్రామ పంచాయతీ సిబ్బంది యొక్క న్యాయమైన సమస్యల కోసం కచ్చితంగా పోరాడుతామన్నారు. ప్రభుత్వ తీరుని తీవ్రంగా ఖండిం చారు. అనంతరం అధికార ప్రతినిధి బృందంగా డీపీఓ విజయేంద్ర నాథ్, పండరినాథ్ ధర్నా దగ్గరికి వచ్చి సామరస్య పూర్వకంగా వారి సమస్య లను విని జీతాలు ఇవ్వక పోవడం వాస్తవమేనని,గ్రాంట్స్ రాక పోవడంతో ,కుబేర్ యాప్ ఓపెన్ కాక పోవడం వల్ల ఇబ్బందులు వస్తున్నాయన్నారు. ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి కచ్చితంగా జీతాలు ఇప్పించ రకంగా కృషి చేస్తామని సిబ్బందికి హామీ ఇచ్చారు.అనంతరం గ్రామపంచాయతీ ప్రతినిధి బృందం కలెక్టర్ విజయేంద్ర గారికి లోకల్ బాడీ అడిషనల్ కలెక్టర్ గారికి ప్రజావాణిలో వినతిపత్రం ఇవ్వగా కలెక్టర్ సానుకూలంగా స్పందించి జీతాలు ఇవ్వకపోవడం బాధాకరమని ప్రభుత్వంతో మాట్లాడి పంచాయతీరాజ్ కమిషనర్ తో దృష్టికి తీసుకెళ్లి జీతాలు ఇప్పించేలా కృషి చేస్తానని కలెక్టర్ హామీ ఇచ్చారు. ప్రతినిధి వర్గం కృతజ్ఞతలు తెలిపారు. ఇందులో కృష్ణయ్య ,రవిసాగర్,వెంకటేష్, వెంకటయ్య ,పద్మా, వెంకటమ్మ , చంద్రమ్మ వేణు, అచ్చలయ్య చెన్నయ్య పెంటయ్య నారాయణ, రాములు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఆధునిక వైద్యాలయం' శ్రీ రాఘవేంద్ర '

- ఆహారం, ఆరోగ్యం, ఆధ్యాత్మికం ప్రత్యేకం
- ఆస్పత్రికి రాకముందే సగం రోగం నయం
- స్వచ్ఛమైన ఆహారం ద్వారానే రోగ నివారణ
- ఇది ఆస్పత్రి వర్గాల మనోగతం



నవతెలంగాణ - మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

వనపర్తి జిల్లా పెబ్బేరు మండల పరిధిలో హైదరాబాద్ కర్నూల్ జాతీయ రహదారికి సమీపాన ఒక శ్రీ రాఘవేంద్ర వైద్యాలయం ఉంది. రోగ నివారణ కోసం ఇక్కడి వెళ్తే మనకు తెలియ కుండానే సగం రోగం నయమౌతున్నది. ఆధ్యాత్మికం పరబ్రహ్మ స్వరూపం అన్నట్లుగా ఆస్పత్రిని నిర్మాణం చేశారు.అత్యాధునిక సదు పాయాలతో పాటు ఆస్పత్రి నిర్మాణం బయట చూడ చక్కని ఆకృతులున్నాయి. ప్రకృతి సంపద కాలుష్యం లేని ఆహారం గ్రామీణ వాతావణం ఉట్టిపడేలా మనకు అనేక ఛాయా చిత్రాలు దర్శన మిస్తాయి. గ్రామీణ ప్రాంతానికి చిహ్నంగా ఉండే చేదురు బావిద్వారా నీళ్ల చేదడం,ఎడ్లబండి, తాటి చెట్లకు వీధి లైట్లు ఏర్పాటు చేయడం చెట్లకు ఆధ్యాత్మికమైన పేర్లు పెట్టడం రంగుల తోరణాలు,ఆధునిక వ్యవసాయంలో ఆదిమ కాలం నాటి ఆహారంకు ప్రాధాన్యత ఇవ్వడం ఇక్కడి ప్రత్యేకతలు. తృణ ధాన్యాలతో తయారు చేసిన పానీ యాలు, ఆహారాలతో ఇక్కడ క్యాంటీన్ నడపడం ప్రత్యేకత సంతరించు కున్నది. ప్రధా నంగా ఇక్కడ విధులు నిర్వహి స్తున్న డాక్టర్ రాఘ వేందర్‌రెడ్డి నవతె లంగాణతో అనేక విషయాలు తెలిపారు. ఆయన మాటల్లోనే మన ఆహార అల వాట్లే వల్లనే మనకు సగం రోగం నయం అవుతుం దంటారు. కొవ్వు లేని ఆహారాలే తీసుకోవాలని ఆయన చెబుతారు. మార్కెట్‌లో లభించే నూనె గాకుండా గానుగ నూనె వాడితే బాగుంటుంది. ఇక్కడ ఆస్పత్రి ప్రత్యేక పరిస్థితుల్లో నడుపు తున్నామని ఆయన చెబుతారు. ఆస్పత్రికి వచ్చి నట్లుగా గాకుండా ఒక దేవాలయ దర్శనం కోసం వచ్చినట్లుగా ఉంటుందని ఆయన చెబుతారు. చికిత్సలో బాగంగా ఇక్కడ తాటి పాములకు చెందిన వృద్దురాలు దేవమ్మ కడుపులో నుంచి 9 కేజీల బరువు కల్గిన గడ్డను విజయ వంతంగా తొలగించా మన్నారు. ముఖ్యంగా చిన్న పిల్లలు వృద్దులు,గర్భిణీలకు థైరాయిడ్,ఉన్న వారికి వైద్యం అందిస్తామని చెప్పారు.విరేచనాలు, వాం తులు, జ్వరం వంటివి కాలుష్య నీటివల్ల వస్తాయని గుర్తు చేశారు. 200 ఏళ్ల నాటి నుంచి గ్రామీణ ప్రాంతాలలో పండించే సాంప్ర దాయ పంటలనే మేము సాగు చేస్తున్నామని వాటినే మేము ఆహారంగాతీసుకుంటున్నామని గుర్తు చేశారు.వత్తడి లేని జీవితంతోనే 100 శాతం ఆరోగ్యంగా ఉండవచ్చని ఆయన తెలియ చేస్తున్నారు. తక్కువ ఖర్చుతో కార్పోరేటు వైద్యం సరితూగే వైద్యంతో ఆరోగ్యవంతంగా జీవించాలని ఆయన డాక్టర్ రాఘవేందర్‌రెడ్డి సూచిస్తున్నారు.



ఉన్నతమైన చదువు, అపారమైన జ్ఞానమే లక్ష్యం

- కేరళ ఉపాధ్యాయులతో బోధన
- 32 ఏళ్లుగా ఉత్తమ సేవలు
- మార్కుల కోసం కాదు పేయిల్ గాకుండా ఉండాలి
- జిజూ ప్రిన్సిపాల్ గాంధీ మెమోరియల్ ఉన్నత పాఠశాల పెబ్బేర్



నవతెలంగాణ - మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

ఉన్నతమైన చదువు అపారమైన జ్ఞానం విద్యార్థులకు బోధించడమే లక్ష్యంగా పనిచేస్తున్నాం. ముఖ్యంగా విద్యార్థికి మార్కులు గాకుండా పేయిల్‌కండా చూడటమే లక్ష్యంగా కృషి చేస్తున్నాం.8 ఏళ్ల నుంచి 100 శాతం ఉత్తీర్ణత సాధించాం. ముఖ్యంగా 32 ఏళ్లుగా నడుస్తున్న గాంధీ మెమోరియల్ ఉన్నత పాఠశాలఈ ప్రాంతంలో హైదరాబాద్‌లోని కార్పోరేటు పాఠశాలలకు దీటుగా కేరళ ఉపాధ్యాయుల చేత బోధన చేయిస్తున్నామని గాంధి మెమోరియల్ ఉన్నత పాఠశాల ప్రిన్సిపాల్ జిజూ నవతెలంగాణతో అన్నారు. ఆయన మాటల్లోనే... 1992లో ఈ పాఠశాలను ప్రారంభించారు. ఇక్కడ పదివరకు విద్యాబోధన చేస్తున్నాం. ఈ ఏడాది 450 మంది విద్యార్థులు ఉన్నారు. 10లో 22 మందికి బోధన చేస్తూ... 100 శాతం ఉత్తీర్ణత సాధించడానికి అవిరళ కృషి చేస్తున్నాం.ఈ ఏడాది మాపాఠశాలలో చదివిన పురెందర్ తండ్రి ఎల్లస్వామి, నాగసానిపల్లి నీట్‌లో సీటు రావడం మాకు గర్వకారణం. ఆత్మకూరు మండలం రేచింతల గ్రామానికి చెందిన సహదేవ్ యాదవ్‌కు బ్యాంక్ ఆఫ్ బరోడాలో ఎబిఎమ్‌లో ఉద్యోగం వచ్చింది. గణేష్‌కు నీట్‌లో నర్సింహయుడుకు ఐఐటిలో సీటు రావడం మా పారదర్శకతకు నిదర్శనంగా చెప్పవచ్చు. 6 నుంచి 10 వరకు ఐఐటి కోచింగ్ ఉంటుంది. 8 నుంచి 10 వరకు స్కౌట్ అండ్ గైడ్‌లో శిక్షణ ఇస్తున్నాం. కేరళ మాదిరిగా ప్రతి విద్యార్థికి ఆటల్లో ప్రావీణ్యత ఉండేలా శిక్షణ ఇస్తాం.చదువులో వెనకబడిన వారిని ఇతర రంగాలలోకి మళ్లించడం ద్వారా వారికి భవిష్యత్‌పై నమ్మకం ఏర్పడుతోంది. కేరళలలో చేసేది అదే. చిన్నారులను హాస్టల్‌లో వేసి చేతులు దులుపుకోవడం సరికాదు. వారికి మానసిక పరిపక్వత వచ్చేవరకు ఇంటిదగ్గర ఉంచుకొని చిదించడమే మంచిది. ఉదయం సాయంకాలం స్టడీ అవర్ పేరుతో విద్యార్థులకు ఒత్తడికి గురిచేస్తే.. బాగుండదు.. అదే పిల్లల జ్ఞాపక శక్తిని పెంచేందుకు దోహద పడుతోంది. సెల్‌పోన్ నుంచి దూరంగా ఉంచాలి.హాస్టల్ విద్య వల్ల అమ్మనాన్నా ప్రేమకు విద్యార్థులు క్రమంగా దూరమౌతున్నారు.జైలు మాదిరిగా పాఠశాలలను మార్చడం బావ్యం కాదు. మనం సమాజంలో ఎలా ఉండాలో పిల్లలకు నేర్పాలి.పుస్తకాల మోతను తగ్గించేలా చూడాలి. తప్పులు చేస్తే...స్మృతి మెతగా మందలించాలి తప్ప దండన చేయరాదు. దండిస్తే... పిల్లల మనుసు గాయమై క్రూరంగా మారిపోతారు. ముఖ్యంగా డ్రిల్ పిరియడ్ నిర్వహించి ఆటల్లో ప్రోత్సహించాలి. ఈత నేర్పడం తప్పనిసరిగా బావించాలి. సాంఘీక శాస్త్రంలో తప్పు చేస్తే ఎటువంటి శిక్షలు ఉంటాయో వారికి అర్థం అయ్యేలా పాఠాలు ఉండాలి.

మీ పాఠశాలలో ప్రత్యేకతలు ఏమిటీ ?

మా పాఠశాలలో తల్లి తండ్రి లేని విద్యార్థులు ఎందరున్నా... వారికి ఉచిత విద్య బోధన చేయడానికి సిద్ధంగా ఉన్నాం. ముఖ్యంగా గోల్డన్ బర్డ్స్ స్కాలర్ షిప్పు అందజేస్తున్నాం. ఇంకా విద్యార్థికి ఒత్తడి లేని చదువు ఉన్నతమైన విద్య జ్ఞానం అందించే దిశగా మేము కృషి చేస్తున్నాం.

వికలాంగులకు స్కూటీలందజేత



నవతెలంగాణ- జడ్చర్ల

వికలాంగులకు స్కూటీలను ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి ,కంపెనీ ప్లాంట్ హెడ్ భాస్కర్ రెడ్డి అందజేశారు. జడ్చర్ల మండలంలోని పోలేపల్లి సెజ్‌లో ఉన్న హెటిరో ల్యాబ్స్ కంపెనీ ఆధ్వర్యంలో వికలాంగులకు అందిస్తున్న స్కూటీలను సోమవారం జడ్చర్ల కేంద్రంలోని ఎమ్మెల్యే కార్యాలయంలో ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి లబ్ధిదారులకు అందజేశారు. సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. వికలాంగులకు స్కూటీలను అందజేసిన హెటిరో యజమాన్యానికి ధన్యవాదాలు తెలిపారు. రానున్న రోజుల్లో కంపెనీ కార్యకలాపాల ద్వారా జడ్చర్ల నియోజకవర్గంలోని కొన్ని పాఠశాలలను దత్తత తీసుకుని అభివృద్ధి చేయాలని కోరారు.అలాగే మరింత మంది వికలాంగులకు స్కూటీలను అందజేయాలని వారిని కోరారు.హెటిరో యజమాన్యం సానుకూలంగా స్పందించి ఈ సంవత్సరంలోనే మరిన్ని స్కూటీలను వికలాంగులకు అందిస్తామన్నారు.కార్యకలాపాల ద్వారా నియోజకవర్గంలో కొన్ని పాఠశాలలను తీసుకొని అభివృద్ధి చేస్తామని తెలిపారు.

పాలమూరు కోఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ ఎన్నిక ఏకగ్రీవం

నవ తెలంగాణ-మహబూబ్ నగర్



పాలమూరు కో ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ ఎన్నిక ఏకగ్రీవం అయిందని ఎన్నికల అధికారి కె.బ్రైటన్‌పాల్ లో తెలిపారు.12 డైరెక్టర్ పోస్టలకు గాను,17 నామినేషన్ లు రాగా అందులో 05 గురు వారి యొక్క నామినేషన్ లు విత్ డ్రా చేసు కోవడం వల్ల డైరెక్టర్ ల ఎన్నిక ఏకగ్రీవం అయినట్లు వెల్లడించారు.ఏక గ్రీవంగా ఎన్నికైన డైరెక్టర్ లనుండి సోమవారం అధ్యక్ష, సీనియర్ ఉపాధ్యక్ష పోస్టులను కూడా ఆ డైరెక్టర్ లు ఏక గ్రేవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. అధ్యక్షులుగా కండే కుమాంస్వామి,సీనియర్ఉపాధ్యక్షులుగాగుండ్ల కృష్ణయ్య ఉపాధ్యక్షులుగా కలకొండ సూర్యనారాయణ, డైరెక్టర్ లుగా ఎదిరే తమ్మయ్యా, కల్వ కన్నయ్య, శెట్టిడీ.జ్యోతి,ఎన్ సంగమేశ్వర, పుల్ల శ్రీనివాస్,పోల నాగలక్ష్మి,రాగిరి తిరుపతయ్యా,,పాలదిరామ్మోహన్‌జి. వెంకటేశ్వర్లు ఎన్నికై నారని తెలిపారు..ఎన్నికైన వారికి జిల్లా సహకార అధికారిని పద్మ జాయింట్ రిజిస్ట్రార్ ధృవీకరణ పత్రాలిచ్చారు.

డీఐఈఓను సస్పెండ్ చేయాలి

నవ తెలంగాణ మహబూబ్ నగర్

మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో ప్రవేట్ జూనియర్ కళాశాలల కు తొత్తుగా మారిన డీఐఈఓ శ్రీధర్ సుమన్ నీ సస్పెండ్ చేయాలని ఎస్ఎఫ్ఐ. ఏఐఎస్ఎఫ్ నాయకులు జిల్లా కలెక్టర్ విజయేంద్ర కు సోమవారం ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ప్రశాంత్, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి,రాజుమాట్లాడుతూ,ప్రవేట్ కళాశాలల్లో తరగతిగదులపై హాస్టల్స్ అనుమతి లేకుండా నడుస్తున్నాయని శ్రీధర్ సుమన్ కి సమాచారం ఇచ్చిన పట్టించుకోవడంలేదని అన్నారు. విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో కళాశాల ముందు ధర్నా నిర్వహించిన ఫోన్ స్విచ్ ఆఫ్ చేసి వెళ్లిపోయారని తెలిపారు. ప్రైవేటు కళాశాల యజమాని దగ్గర డబ్బులు తీసుకుని ఈ విధంగా ప్రవర్తిస్తున్నారని అనుమానాలకు దారి తీసాయి . గతంలో చెప్పిన మాటలు ఏ కళాశాల సమస్యలున్న తక్షణమే స్పందించి కళాశాలపై చర్యలు తీసుకుంటానని చెప్పడం జరిగింది. కానీ అవి ఇప్పుడు మాటలకే పరిమితం తప్ప ఆచరణలో మాత్రం లేదని తెలిపారు. ప్రైవేటు యజమాన్యం దగ్గర డబ్బులు తీసుకుని ప్రవేటు కళాశాలలో ఏ సమస్య వచ్చినా చూసి చూడనట్టు పోతున్నారని తెలిపారు.శ్రీధర్ సుమన్ మాత్రం మహబూబ్‌నగర్‌లో ఉన్న ప్రైవేట్ కళాశాలకు ఫ్రీడమ్ ఇచ్చారని తెలిపారు. విద్యార్థి సంఘాలు ప్రవేట్ కళాశాలపై ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకునే వాడు కాదని అన్నారు.అధిక ఫీజులు వసూలు చేస్తున్న కళాశాలపై చర్యలు తీసుకోవాలని పదేపదే సమాచారం ఇచ్చిన పట్టించుకోడని అన్నారు. తక్షణమే శ్రీధర్ సుమన్‌ని సస్పెండ్ చేయాలని విద్యార్థి సంఘాలు మండిపడుతున్నాయి. లేకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని వారు తెలిపారు. కార్యక్రమంలో భరత్ నాయకులు పాల్గొన్నారు.



సమాజసేవలో వైద్యానికి ప్రథమస్థానం

• జెడ్పీ చైర్మన్ ఆర్.లోక్‌నాథ్‌రెడ్డి

నవ తెలంగాణ - వనపర్తి



సమాజసేవలో వైద్యానికి ప్రథమస్థానం లభిస్తుందని, అలాంటి ఉన్నతమైన హెూదాలో ప్రతి వైద్య విద్యార్థి బాధ్యతాయుతంగా రోగులకు సేవచేయాలని వనపర్తి జెడ్పీ చైర్మన్ ఆర్.లోక్‌నాథ్‌రెడ్డి సూచించారు. వనపర్తి ప్రభుత్వ మెడికల్ కళాశాలలో సోమవారం ఏర్పాటు చేసిన ఫ్రెషర్స్ డే వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.ప్రస్తుత సమాజంలో ఆహార ధాన్యాలన్నీ కల్తీమయం అయ్యాయని, వాటిని వినియోగిస్తున్న ప్రజలు రోగాల భారినపడి సతమతమవుతుంటారని తెలిపారు.అలాంటి వారికి ఆహారపు అలవాట్లపై అవగాహన కల్పించాలన్నారు. ఆరోగ్యాన్ని కాపాడుకునే అంశాలను వివరించాలని సూచించారు. భవిష్యత్తులో ఆరోగ్య సమస్యలు అనేకం పెరుగుతాయన్నారు. చాలా శ్రద్ధతో చదువుకొని ప్రముఖ వైద్యులుగా తయారవ్వాలని వైద్య విద్యార్థులను ఆశీర్వదించారు.కార్యక్రమంలో ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి, శ్రీరంగాపురం జెడ్పీటీసీ రాజేంద్రప్రసాద్, వైద్య కళాశాల ప్రిన్సిపాల్, వైద్య కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

చిత్తశుద్ధితో ప్రజా సమస్యల పరిష్కారం : ఎస్పీ

నవ తెలంగాణ- వనపర్తి



శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా ప్రజల సమస్యల పరిష్కారానికి పోలీస్ శాఖ చిత్తశుద్ధితో పనిచేస్తుందని, బాధితులకు అండగా ఉంటూ ఫిర్యాదులపై వెంటనే చర్యలు తీసుకుంటున్నామని జిల్లా ఎస్పీ రక్షిత కృష్ణమూర్తి అన్నారు. జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఎస్.పి రక్షిత కె.మూర్తి ప్రజావాణి కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఫిర్యాదుదారుల సమస్యలను విని వాటిని చట్టప్రకారం పరిష్కరించాలని సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ రోజు ప్రజావాణికి జిల్లా నలుమూలల నుండి 15 ఫిర్యాదులు వచ్చాయని పేర్కొన్నారు. అందులో భూమికి సంబంధించినవి 10, భార్య భర్తలవి ఐదు ఫిర్యాదులు అందాయని తెలిపారు.

రైతు రుణమాఫీ నిబంధన లేకుండా అమలు చేయాలి

• సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్ వెస్లీ

నవతెలంగాణ - వీపనగండ్ల



రాష్ట్ర ప్రభుత్వం రైతు రుణమాఫీ నిబంధనలు లేకుండా అమలు చేయాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్ వెస్లీ అన్నారు. మండల పరిధిలోని బొల్లారం గ్రామంలో సీపీఐ(ఎం) మండల స్థాయి శిక్షణ తరగతులను గ్రామ కన్వీనర్ బాల గౌడ్ అధ్యక్షన నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్ వెస్లీ మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న ఎన్డీఏ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలు ఒలంపిస్తుందన్నారు. ఈ విధానాలకు వ్యతిరేకంగా ఇటీవల జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీకి 400 సీట్లు వస్తాయని అనుకున్న స్థాయిలో రాకుండా వందల నలభై సీట్లు మాత్రమే రావడం జరిగింది అన్నారు. ఇండియా కూటమితో కలుపుకొని 292 సీట్లు రావడం జరిగిందన్నారు. కేంద్రం ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలు జీఎస్టీ నోట్ల రద్దు రైతు వ్యతిరేక మూడు నెలల చట్టాలు తీసుకురావడానికి ప్రజల్లోకి తీసుకు వెళ్లడం వల్లనే బీజేపీకి ప్రజల్లో బలం తగ్గిందన్నారు. నీట్ పరీక్షల్లో బీజేపీ నాయకుల, అధికార పార్టీ నాయకుల హస్తం ఉందని ఆరోపించారు. తక్షణమే కేంద్ర విద్యా శాఖ మంత్రి రాజీనామా చేసి, నీటిని రద్దు చేయాలని సంబంధిత అధికారులపై సమగ్ర విచారణ చేసి శిక్షించాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం అనుసరించి ప్రభుత్వ వ్యతిరేక విధానాలకు ఉద్యమించాలని పిలుపునిచ్చారు. సింగరేణి బొగ్గు వేలం రద్దుచేసి సింగరేణి సంస్థకే అనుమతులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఏడాది నర నుంచి ప్రభుత్వ స్థలాలలో గుడిసెలు వేసుకుని నివసిస్తున్న వారికి ఇండ్లు నిర్మించి ఇవ్వాలని ప్రభుత్వ స్థలాన్ని ఇల్లు లేని వారికి స్థలం ఇచ్చి ఇండ్లు నిర్మించి ఇవ్వాలన్నారు. రాష్ట్రంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను చేయాలని డిమాండ్ చేశారు. రాజ్యాంగాన్ని మార్చి మనువాద సంస్కృతిని ప్రోత్సహించేందుకు కుట్ర చేస్తుందన్నారు. హిందూ ముస్లింల మధ్య చిచ్చు పెట్టి మతోన్మాదాన్ని ప్రోత్సహిస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వం అనుసరించే ప్రభుత్వ వ్యతిరేక విధానాలపై సమరసిర పోరాటాలకు సిద్ధం కావాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. అనంతరం సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి జబ్బర్ మాట్లాడుతూ. ఎన్నికల ముందు ఇచ్చిన రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లు మహిళా విద్యార్థులకు, స్కూటీలు వ్యవసాయ కూలీలకు 12000, రైతు భరోసా రైతు బీమా పథకాలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. గోపాల్ దిన్నె రిజర్వాయర్ ఉమ్మడి మండల రైతులకు సాగునీరు అందక ప్రతి సంవత్సరం పంటలు ఎండిపోయి నష్టపోవడం జరుగుతుందన్నారు. ఉమ్మడి మండలంలో ఉన్న ఎత్తిపోతల పథకాలను మరమ్మతులు చేసి రైతులకు సాగునీరు అందించేందుకు కృషి చేయాలన్నారు సింగోటంకు గోపాల్దిన్నె లింకు కెనాల్కు ప్రారంభమైన మధ్యలో ఆగిపోవడం జరిగిందని భూములు కోల్పోయిన రైతులకు 2013 భూ సేకరణ చట్టం ద్వారా నష్టపరిహారం చెల్లించి పనులు ప్రారంభించాలని డిమాండ్ చేశారు. గ్రామాల్లో అంతర్గత రోడ్లు, సీసీ రోడ్లు డ్రైనేజీలు నిర్మించాలని డిమాండ్ చేశారు. రంగవరం, గోపాల్ దిన్నె, నాగర్ల బండ తండా గ్రామాలకు బస్సు సౌకర్యం లేక ప్రజలు కాలినడకలని ప్రయాణించాల్సి వస్తుందన్నారు.ప్రజా ప్రతినిధులు, సంబ ంధిత అధికారులు గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. గ్రామాలలో నెలకొన్న సమస్యలపై కార్యకర్తలు ,నాయకులు పోరాటాలు నిర్వహించాలని, ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి బాల్ రెడ్డి సీపీఐ(ఎం) మండల కార్యదర్శి సభ్యులు ఎం కృష్ణయ్య, ఎండి మహబూబ్పాషా, మండల కమిటీ సభ్యులు వి కృష్ణయ్య, ఈశ్వర్, నిరంజన్, ఆశన్న , పార్టీ సీనియర్ నాయకులు నాగిరెడ్డి,నాయకులు ఎం వెంకట స్వామి, రవి ప్రసాద్, నాగరాజు, వెంకటస్వామి, తిరుపత య్య, శ్రీనివాసులు, ఈశ్వరయ్య,రంగస్వామి, కె.రామకృష్ణ నవీన్, ఆంజనేయులు, రామకృష్ణ చిట్టమ్మ, వెంకటమ్మ అరుణ, సుజాత వసంత తదితరులు పాల్గొన్నారు

డబుల్ బెడ్రూం ఇండ్లలో సమస్యలను పరిష్కరించాలి

• బాధితులతో కలిసి సీపీఐ(ఎం) వినతపత్రం అందజేత



నవతెలంగాణ - మదనాపురం

మదనాపురం మండల కేంద్రంలోని డబుల్ బెడ్రూమ్ ఇండ్లలో సమస్యలను పరిష్కరించాలని మండల సీపీఐ(ఎం) డిమాండ్ చేశారు. మండల కార్యదర్శి వెంకట్రాములు ఆధ్వర్యంలో ప్రజలందరూ తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేపట్టారు.తహశీల్దార్ అబ్రహాం లింకన్,ఎంపీఓ పుష్పకు వినతి పత్రం అందించారు.ఈ సందర్భంగా వెంకట్రాములు మాట్లాడారు. లబ్ధిదారులకు ఇండ్లను ఇచ్చి 8 నెలలు అయ్యిందని,వసతులు లేక సతమతం అవుతున్నారని గుర్తు చేశారు.తాగడానికి మంచి నీటి వసతి లేక బిందెలతో దూరం వెళ్లి తెచ్చుకుంటు తాగే పరిస్థితి ఏమిటి పరిస్థితి వచ్చిందన్నారు. బాత్రూం లోని నీళ్ళు బయట రోడ్లపై పారుతుందన్నారు. డ్రైనేజీలు లేకపో వడంతో బురదలోనె నడుస్తూ తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు వెల్లడించారు.వాటి వల్ల దోమల బెడద ఎక్కువ అయ్యి రోగాలు వస్తున్నాయని వెల్లడించారు.ఇండ్లలో వసతుల ఏర్పాటు సక్రమంగా లేకపోవడంతో కిరాయిల ఇండ్లలో ఉంటూ జీవనాన్ని సాగిస్తున్నారన్నారు. సమస్యలను వెంటనే పరిష్కరించి లబ్దిదారులకు న్యాయం చేయాలని కోరారు.కార్యక్రమంలో నాయకులు చీర్ల ప్రసాద్,వెంకటేష్,చెన్నయ్య,డబుల్ బెడ్రూమ్ ఇండ్ల ప్రజలు పాల్గొన్నారు.

శిఖం ప్రభుత్వ భూముల పరిశీలన



నవతెలంగాణ - ఆత్మకూరు

ఆత్మకూరు పట్టణంలోని మండల తహసీల్దార్, మున్సిపల్ కమిషనర్ సూచన మేరకు మున్సిపల్ సిబ్బంది సోమవారం పట్టణంలోని ప్రభుత్వ మరియు శిఖం భూములను ,వెంకటేశ్వర స్వామి దేవాలయ, ధర్మాదాయ సోమసాగర్ శివారు సంబంధించిన 44 ఎకరాల 28 సెంట్లు భూమి మరియు చెరువు కట్ట దగ్గర ఉన్న శిఖం భూములను పరిశీలించారు.. సందర్భంగా వారు మాట్లాడుతూ..ప్రభుత్వ ఆధీనంలో ఉన్న భూములు ఎవరు కబ్జా చేసిన ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని వారు పేర్కొన్నారు. ఇట్టి కార్యక్రమంలో మండల తహసీల్దార్ రాజు, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ జయమ్మ, మున్సిపల్ సిబ్బంది, భాస్కర్ రెడ్డి, నరేందర్, తదితరులు పాల్గొన్నారు.

రైతు రుణమాఫీకి గ్రీన్ సిగ్నల్

• తెలంగాణ జన సమితి అధ్యక్షులు,యం.ఏ ఖాదర్ పాష



వనపర్తి : రుణమాఫీపై రైతులకు ఇచ్చిన మాటకు కట్టుబడిన వ్యక్తి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని తెలంగాణ జన సమితి పార్టీ వనపర్తి జిల్లా అధ్యక్షులు ఖాదర్‌పాష అన్నారు. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం రైతు రుణమా ఫీకి గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన సందర్భంగా ముఖ్యమ ంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ప్రణాళిక బోర్డు వైస్ చైర్మన్ జిల్లెల చిన్నారెడ్డి, స్థానిక ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డిలకు ఆయన సోమవారం ఒక ప్రకటనలో అభినందనలు, ధన్యవా దాలు తెలిపారు. రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేసే క్రమంలో రైతులకు ఏక కాలంలో రెండు లక్షల రూపాయల రుణమాఫీకి రాష్ట్రమంత్రివర్గం ఆమోదంతెలపడం శుభపరిణామనిపేర్కొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

వనపర్తి : వనపర్తి జిల్లా కేంద్రం 18వ వార్డు పరిధిలోని గాంధీనగర్‌లో అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందిన గంధం బాలయ్య కుటుంబానికి స్థానిక ఎమ్మెల్యే మేఘారెడ్డి తరుపున రూ.5,000లను కాంగ్రెస్ నాయకులు సోమవారం ఆర్థిక సాయం అందజేశారు.ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులను స్థానిక కౌన్సిలర్ గంధం సత్యమ్మ శరవంద, వనపర్తి నియోజకవర్గ సమన్వయకర్త లక్కాకుల సతీష్, వనపర్తి పట్టణ అధ్యక్షులు చీర్ల విజయచందర్, కౌన్సిలర్ లక్ష్మీ రవి యాదవ్, వనపర్తి అసెంబ్లీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ద్యారపోగు వెంకటేష్, ఓబీసీ పట్టణ అధ్యక్షులు బొంబాయి మన్నెంకొండలు గంధం బాలయ్య భౌతిక కాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

తెలుగు నరసింహకు పరామర్శ

• ఎంపీటీసీల ఫోరం సంఘం జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఇంద్రకంటి వెంకటేష్



నవ తెలంగాణ వీపనగండ్ల: మండల పరిధిలోని సంగినేనిపల్లి గ్రామానికి చెందిన తెలుగు నరసింహ అనారోగ్యంతో బాధపడుతూ హైదరా బాదులోని గాంధీ ఆసుపత్రి లో చికిత్స పొందు తున్నారు. విషయం తెలుసుకున్న రాష్ట్ర ఎక్సైజ్ పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఆదేశాను సారం. సంగినేనిపల్లి గ్రామ ఎంపీటీసీ, జిల్లా ఎంపీటీసీల ఫోరం సంఘంఅధ్యక్షులు డాక్టర్ ఇంద కంటే వెంకటేష్ సోమవారం రోజు చికిత్స పొందుతున్న తెలుగు నరసింహ పరామర్శించారు.మెరుగైన వైద్యం అందించేందుకు మంత్రి కృష్ణారావు సంబంధిత డాక్టర్లకు ఆదేశించడం జరిగిందన్నారు.

కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరణ

• ఎగరేసిన ఎమ్మెల్యే జిఎంఆర్



మదనాపురం :మండలంలోని తిర్మలాయపల్లె గ్రామంలో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ జెండాను దేవరకద్ర నియోజకవర్గ ఎమ్మెల్యే జి.మధుసూదన్‌రెడ్డి సోమవారం గ్రామనాయకులతో కలిసి ఆవిష్కరణ చేశారు. కార్యకర్తలు, నాయకులు పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తూ ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాల అమలుపై ప్రజలకు వివరిం చాలని సూచించారు. కార్యక్రమంలో నాయ కులు వెంకట్ నారాయణ, నాగన్న యాదవ్, శేషన్న, సాయిలు యాదవ్, రాములు, వినోద్, శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

ఫిర్యాదులకు అత్యంత ప్రాధాన్యతనివ్వాలి

• కలెక్టర్ ఆదర్శ్ సురభి

నవ తెలంగాణ - వనపర్తి

ప్రజావాణి ఫిర్యాదులను పరిష్కరించటంలో అత్యంత ప్రాధాన్యత ఇచ్చి ఎప్పటికప్పుడు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి జిల్లా అధికారులకు ఆదేశించారు. సోమవారం ఐ.డి. ఓ.సి లోని ప్రజావాణి హాల్లో నిర్వహించిన కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, అదనపు కలెక్టర్ రెవెన్యూ యం నగేష్‌తో కలిసి ఆయన ప్రజావాణి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అధికారులు ప్రజావాణి కార్యక్రమానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమానికి తప్పకుండా హాజరు కావాలని, వచ్చిన ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించి సమాచారాన్ని ఫిర్యాదుదారునికి పంపటమే కాకుండా నివేదికను తనకు పంపించాలని ఆదేశించారు. మొత్తం 97 ఫిర్యాదులు వచ్చాయని, వాటిని పరిష్కరించాలని సూచించారు.



అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో ఈ-ఆఫీస్ అమలు

వచ్చేవారం నుండి అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో ఈ ఆఫీస్ ద్వారా ఉత్తర ప్రత్యుత్తరాలు జరగాలని ఆదేశించారు. అందుకు అవసరమైన లాగిన్‌లు, శిక్షణ కార్యక్రమం ఈ వారంలో పూర్తి కావాలని సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అధికారులు, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా తహశీల్దార్లు, ఎంపిడిఓలు తదితరులు పాల్గొన్నారు.

స్థానిక సమస్యలపై కలెక్టర్‌కు వినతి

నవ తెలంగాణ - వనపర్తి



జిల్లా కేంద్రం ఐడివోసీ కార్యాలయ సముదాయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభిని అఖిలపక్షం నాయకులు కలిసి స్థానిక సమస్యలపై విన్నవించారు. అనంతరం ఐక్యవేదిక అధ్యక్షులు సతీష్ యాదవ్ మాట్లాడుతూ ఎనిమిది అంశాలపై ప్రజావాణిలో వినతి పత్రాలు ఇచ్చినట్లు తెలిపారు.ప్రభుత్వ ఆసుపత్రిలో జరిగిన అక్రమాలు వెలికి తీయాలని, మతాశిశు సంరక్షణ అంబులెన్సును, మంచాలు ఇతర సామగ్రి అమ్ముకున్న దానిపై, కార్మికుల వేతనాలు గోల్‌మాల్ పైన శానటరీ, పేషంట్ కేర్, సూపర్వైజర్స్ ఉద్యోగుల పేరిట కమిషన్లు తినడంపైన విన్నవించినట్లు తెలిపారు.మాజీ ఎమ్మెల్యే జయరాములు పేరుపై ఉన్న ప్రభుత్వ అతిథి గృహాన్ని వెంటనే పున్ణ ప్రారంభించాలని కోరామని పేర్కొన్నారు. పాత బస్టాండులో ఉన్న షాపులు తీసివేసినా, చైనా బజారు ఒక్కటే ఉంచడంపై, దానికి కొత్త బస్టాండులో స్థలం కేటాయించినా కొందరు స్వార్ధపరులు వారితో కుమ్మక్కై దాన్ని ఖాళీ చేయకుండా ఉంచారని, వెంటనే పాత బస్టాండును పున ప్రారంభించాలని కోరామన్నారు. మున్సిపాలిటీలో తైబజార్, ఇతర వసూళ్లలో గోల్మాల్ పై ఫిర్యాదు చేశామన్నారు. ఎలాంటి తైబజార్ టెండర్లు లేకుండా చిరు వ్యాపారులకు ఉపశమనం కలిగించే అవకాశం కలిగించాలని పేర్కొన్నామన్నారు. వీటన్నింటిపై కలెక్టర్ అవగాహన చేసుకుని వాటిపై విచారణ చేయించి వనపర్తి ప్రజలకు సేవచేయాలని కోరామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ సెల్ సభ్యులు నాగరాజు, టిడిపి రాష్ట్ర నాయకులు కొత్తగొల్ల శంకర్, నాయకులు శివకుమార్, చందు, నాయి బ్రాహ్మణ జిల్లా అధ్యక్షుడు అశ్విని రమేష్, అంజి, ఆనంద్ పాల్గొన్నారు.

నాణ్యమైన విద్యను అందించడంలో ' లిటిల్ స్టార్ '





నవ తెలంగాణ - పాన్‌గల్

ఎంతో మంది పేద విద్యార్థులను ఉన్నంత స్థాయి వైపు వెళ్లడంలో కీలక పాత్ర పోషించింది విద్యతో పాటు వివిధ సంస్కృతి కార్యక్రమం తో పాటు ఆ పాట ద్వారా శాస్త్రీయ పద్ధతులను విద్యనే అందించడంలో లిటిల్ స్టార్ హై స్కూల్ ముందుంచిన ఉంది ఆ పాఠశాల ప్రారంభమై 20 సంవత్సరాలు గడిచిది అంచలంచలుగా ఎదిగి ఎంతోమంది పేద విద్యార్థులు ఆ పాఠశాల నుండి ఇంజనీరింగ్ డాక్టర్ ఉన్నంత స్థాయికి ఎంతోమంది పేద విద్యార్థులు తీసుకువెళ్లిన ఘనత లిటిల్ స్టార్ కి దక్కింది పేద విద్యార్థులకు తక్కువ ఖర్చుతో నానితమైన విద్యను అందించి కార్పొరేట్ సంస్థ పోటీపడి ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలోని 1200 మందితో విద్యార్థుల శాతాన్ని పెంచి విద్యార్థులతో పాటు ఆరోగ్యంతో పాటు ఆటపాట సంస్కృతి కార్యక్రమాలు నిర్వహించి విద్యను క్రమశిక్షణ పద్ధతిలో విద్యార్థి తులకు చక్క దిద్దిన పాఠశాల లిటిల్ స్టార్ ఎంతోమంది ప్రముఖుల చేత చేతులు మీదుగా ప్రశంశాలు అందుకున్న పాఠశాల లిటిల్ సార్ ఆ పాఠశాలలో సంబంధించిన రెస్పాండెంట్, ప్రిన్సిపాల్ మాట్లాడుతూ అర్థవంతమైన పద్ధతిలో పాఠ్యం బోధన విద్యార్థులు సమర్థని పెంచడం ప్రతివారం స్పోకెన్ ఇంగ్లీష్ స్పెషల్ క్లాస్ పెట్టడం, ప్రతి పాఠ్యం పై గైడ్ లేకుండా అర్థవంతమైన నోట్ తయారుచేయడం విద్యార్థుల చేత ప్రశ్న పత్రం తయారు చేయించడం ప్రతి సైన్స్ పాఠ్యం ప్రయోగం చేయించడం ఐఐటి పరీక్షలు వారిని ఒకసారి రాయించడం పదో తరగతి విద్యార్థులకు డిగ్రీలో గ్రామర్ అందించడం నర్సరీ నుండి ఐదో తరగతి వరకు డిజిటల్ క్లాసులు ఇవ్వడం ఐదో తరగతి నుంచి పదో తరగతి వరకు సెమినార్ నిర్వహించడం ప్రతి సంవత్సరానికి ఒకసారి సైన్స్ ఫెయిర్ మూఢనమ్మకాలను తొలగించి విద్యార్థులకు శాస్త్రీయ పద్ధతిలో విద్యను అందించడం మా పాఠశాల అంచనా ఉందన్నారు అంచనాగా ఎదిగి 23 సంవత్సరాలు గడిచినప్పటికీ 50 మంది నుంచి 1200 మంది శాతాన్ని పెంచడం జరిగింది ఈ చక్కటి పేద విద్యార్థులకు తక్కువ ఫీజుతో నాణెంతమైన విద్యను అందించడంలో పేద విద్యార్థులకు గ్రామీణ ప్రాంతంలో ఉన్న వారికి చక్కటి అవకాశాన్ని విద్యను అందించడానికి మా పాఠశాల పని చేస్తుందన్నారు బోధించే అధ్యాపకులు 30 40 మందికి ఉపాధి చూపించే అవకాశాలు కల్పించిందన్నారు పాఠశాల నుండి వందల మంది విద్యార్థులు ఉన్నత స్థాయిలో ఉన్నారని గుర్తు చేశారు ప్రతి సంవత్సరం పదో తరగతి 10 బై 10 9.9 శాతాన్ని సాధించడం తోపాటు మండల స్థాయితో పాటు జిల్లా స్థాయిలో ప్రతిభ చాటిన ఏకైక పాఠశాల లిటిల్ స్టార్ అని గుర్తు చేశారు

సమస్యలను ధైర్యంగా ఎదుర్కోవాలి

• ఎస్పీ రక్షిత కృష్ణమూర్తి సూచన

నవ తెలంగాణ - వనపర్తి



నేటి సమాజంలో మహిళలు, విద్యార్థినులపై జరుగుతున్న దాడులు, ఇతర సమస్యలను ధైర్యంగా ఎదుర్కోవాలని జిల్లా ఎస్పీ రక్షిత కృష్ణమూర్తి విద్యార్థినులకు సూచించారు. జిల్లా ఎస్పీ రక్షిత కృష్ణమూర్తి ఆదేశానిసారం ఏహెచ్‌టియు (మానవ అక్రమ రవాణా నిరోధక విభాగము) ఆధ్వర్యంలో వనపర్తి టౌన్‌లోని గవర్నమెంట్ జూనియర్ బాలికల కళాశాలలో విద్యార్థినులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ఎస్పీ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. విద్యార్థినులు ఈవ్-టీజింగ్, మహిళలపై, చిన్నారులపై జరుగుతున్న నేరాల పట్ల అవగాహన కలిగి ఉండాలన్నారు. మూఢనమ్మకాలు, బాల్య వివాహాలు, మహిళా రక్షణ, సైబర్ నేరాలపై తెలుసుకోవాలన్నారు. ఈ సమస్యలన్నింటిపై ఏహెచ్‌టియు పని చేస్తుందని ఏహెచ్‌టియు ఇంఛార్జి ఎస్ఐ అంజద్ వివరించారు. షీ టీం అంటే ఏమిటి? ఇది ఎలా పని చేస్తుంది? షి టీం ను ఎలా సంప్రదించాలి, యు-టీజింగ్, హ్యూమన్ ట్రాఫిక్ కింగ్, ఉమెన్ హెల్ప్ డెస్క్ లు, ఎమర్జెన్సీ రెస్పాన్స్ సపోర్ట్ సిస్టం, బాల్య వివాహాలు, బాల కార్మికులు, సరిహద్దు కార్మికులు, ఇంటర్నెట్ భద్రత, సైబర్ స్టాకర్లు, పిల్లల సైబర్ భద్రతను ఎలా ట్రాప్ చేస్తున్నారో వ్యక్తిగత సమాచారాన్ని షేర్ చేయాలని సూచించారు. సోషల్ మీడియాను ఉపయోగిస్తున్నప్పుడు తీసుకోవలసిన రక్షణ, భద్రత కొలతల గురించి చిన్నపిల్లలను వెట్టిచాకిరీ నుంచి బయటపడేసి వారి బాల్యాన్ని అందమైన జీవితంగా మలచుకోవడానికి బాటలు వేయాలని సూచించారు. అదేవిధంగా ఎవరైనా బాలల చేత పనులు చేయిస్తే వారు బాలకార్మిక చట్టం కింద శిక్షార్హులు అవుతారని, 14 సంవత్సరాల లోపు బాలబాలికలను పనిలో పెట్టుకోకూడదని తెలిపారు. ప్రస్తుత సమాజంలో పురుషులతో పాటు స్త్రీలు సమానంగా పోటీ పడుతున్నారని తెలిపారు. ఉన్నత చదువులు చదువుకొని ఇంకా ఉన్నతమైన ఉద్యోగాలు సాధించాలని తెలిపారు. ఎలాంటి ఆపద సమయంలో నైనా డయల్100 కు కాల్ చేసి పోలీస్ వారికి సమాచారం ఇవ్వాలని అన్నారు. మహిళలు, చిన్న పిల్లల రక్షణ విషయంలో జిల్లా పోలీసు శాఖ పటిష్టమైన చర్యలు చేపట్టినట్లు తెలిపారు. మానవ అక్రమ రవాణాను నిర్మూలించడానికి యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ ఏహెచ్‌టియును ఏర్పాటు చేసిందని తెలిపారు. ఆకతాయిలతో మహిళలకు ఎలాంటి ఇబ్బం దులు ఎదురైనా వెంటనే మహిళ హెల్ప్ లైన్ 1091/181, చైల్డ్ హెల్ప్ లైన్ 1098/112, సైబర్ క్రైమ్ 1930 నంబర్లకు ఫోన్ చేసి కానీ, వాట్సాప్ ద్వారా కానీ ఫిర్యాదులు చేయాలని సూచించారు. ఫిర్యాదును అందుకున్న వెంటనే ఏహెచ్‌టియు పోలీసులు బాధిత మహిళలకు అండగా నిలుస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో షీ టీం హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్,కానిస్టేబుల్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

లిఫ్ట్ అధ్యక్షుడిగా మల్లెపల్లి రాజవర్ధన్ రెడ్డి

• అభినందించిన జిఎంఆర్



మదనాపురం :మండలంలోని కురుమూర్తి రాయ ఎత్తిపోతల పథకం లిఫ్ట్ అధ్యక్షుడిగా దుప్పల్లి గ్రామానికి చెందిన మల్లెపల్లి రాజవర్ధన్ రెడ్డి ఎంపికయ్యారు.సోమవారం గ్రామంలో దుప్పల్లి,కొత్తపల్లి, అమ్మపుర్, కురుమూర్తి గ్రామాల రైతులతో కలిసి ఏర్పాటు చేసిన సమావేశంలో అందరూ రైతులు ఆయనను అధ్యక్షుడిగా ప్రతిపాదించారు.ఈ సందర్భంగా రాజవర్ధన్ మాట్లాడారు.నాలుగు గ్రామాల రైతు లకు అందుబాటులో ఉండి కురుమూర్తి రాయ ఎత్తిపోతల లిఫ్టును సక్రమంగా నడుపుతామని వెల్లడించారు.అటుగా వెళ్తున్న దేవరకద్ర నియోజకవర్గ ఎమ్మెల్యే జిఎంఆర్ నాయకుల సమక్షంలో రాజవర్ధన్ రెడ్డిని సత్కరించి అభినందించారు. కార్యక్రమంలో కురుమూర్తి దేవస్థాన కమిటి మాజీ చైర్మన్ కొత్తపల్లి శ్రీనివాస్ రెడ్డి,గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు చింతకుంట శేఖర్,జిల్లా మైనారిటీ కార్యదర్శి ఖాజామైనద్దిన్,మాజీ డైరెక్టర్ నాగరాజు,లక్ష్మి నారాయణ,నజీర్,గ్రామ పెద్దలు, యువకులు, రైతులు పాల్గొన్నారు.

ఆడపడిచులకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

• చెక్కులను పంపిణీ చేసిన జిఎంఆర్



మదనాపురం :తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆడపడుచులకు అండగా నిలుస్తుందని దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి అన్నారు.సోమవారం మదనాపురం మండల కేంద్రములోని తహసీల్దార్ కార్యాలయంలో ఆయా గ్రామాలలోని 80 మంది లబ్దిదారులకు కళ్యాణలక్ష్మి,షాది ముబారక్ చెక్కులను అధికారులతో కలిసి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా సంక్షేమం కోసం పథకాల అమలుకు శ్రీకారం చుడుతున్నారన్నారు. కార్యక్రమంలో తహశీల్దార్ అబ్రహాం లింకన్,టిపిసిసి ఆర్గనైజింగ్ కార్యదర్శి అరవింద్ కుమార్ రెడ్డి, ఎస్సి సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పల్లెపాగు ప్రశాంత్,కాంగ్రెస్ మండల అధ్యక్షులు గజ్జల నాగన్న,ప్రధాన కార్యదర్శి జగదీష్, ఉపాధ్యక్షులు వడ్డే కృష్ణ,కురుమూర్తి దేవస్థాన కమిటి మాజీ చైర్మన్ కొత్తపల్లి శ్రీనివాస్ రెడ్డి,నాయకులు వెంకట్ నారాయణ,నాగన్న యాదవ్,రవీందర్ రెడ్డి ,కురుమన్న,విజయ్, రాజిరెడ్డి,వాకిట సత్యం,వెంకటేష్,తదితరులు పాల్గొన్నారు.

మీ నూగ శివశంకర్ నాయుడుకు ఘన నివాళులు



వీపనగండ్ల : ఉమ్మడి మండలం పరిధిలోని లక్ష్మీ పల్లి గ్రామానికి చెందిన మీ నుగా శివశంకర్ నాయుడు హైదరాబాదులో రోడ్డు ప్రమాదంలో మరణించడం జరిగింది. లక్ష్మీ పల్లి గ్రామంలో సోమవారం మృతదేహానికి మాజీ కొల్లాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ పెబ్బేటి రామచంద్రారెడ్డి , మాజీ జెడ్పిటిసి కృష్ణ ప్రసాద్ యాదవ్, మాజీ మండల రైతుబంధు అధ్యక్షులు తేజ రెడ్డి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు .

అదుపుతప్పి ట్రాక్టర్ బోల్తా



వనపర్తి : వనపర్తి జిల్లా పానగల్ మండలం బుసిరెడ్డిపల్లి గ్రామంలో సోమవారం కోమారి లక్ష్మీనారాయణ పనుల నిమిత్తం బొల్లి గట్టు చెరువు కట్టమీద వెళ్తుండగా అదుపుతప్పి ట్రాక్టర్ బోల్తా పడింది.ఈ ఘటనలో డ్రైవర్‌కు తీవ్రగాయాలు కావడంతో ఆసుపత్రికి తరలించి నట్లు స్థానికులు తెలిపారు. చెరువు కట్టను విస్తరించి ప్రమాదాలు చోటుచేసుకో కుండా అరికట్టాలని గ్రామ ప్రజలు,సీపీఐ(ఎం) నాయకులు అధికారులను కోరారు. ప్రభుత్వాలు మారిన, పాలకులు మారిన. సమస్యకు పరిష్కారం మార్గం చూపే వాళ్ళు కరువయ్యారని వాపోయారు.అనేక ప్రమాదాలకు కారణమైన చెరువు కట్టను విస్తరించాలని, తక్షణమే కొల్లాపూర్ ఎమ్మెల్యే, రాష్ట్ర మంత్రి జూపల్లి కష్ణా రావు స్పందించి ఈ సమస్యకు పరిష్కారం చూపాలని, ట్రాక్టర్ యజమానికి న్యా యం చేయాలని ప్రభుత్వాన్ని సీపీఐ(ఎం) మండల నాయకులు సూర్యవంశం రాము కోరారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నాగర్‌కర్నూల్
మంగళవారం | జూన్ 25, 2024 | www.navatelangana.com

పోలీసుల గౌరవ వందనం స్వీకరించిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి

నవతెలంగాణ -అచ్చంపేట

రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, సోమవారం శ్రీశైలం విద్యుత్ జల కేంద్రంలో అధికారులతో సమావేశం నిర్వహించేందుకు వెళు తున్నారు. అమ్రాబాద్ మండలం మన్ననూర్ వనమాలిక గెస్ట్ హౌస్ వద్ద జిల్లా మంత్రి జూపల్లి కృష్ణారావు,స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ, నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి లు ఘనంగా స్వాగతం పలికారు. ఉప ముఖ్యమంత్రి పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు.జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్, జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్, కల్వకుర్తి శాసనసభ్యులు, కసిరెడ్డి నారాయణరెడ్డి, మహబూబ్ నగర్ ఎమ్మెల్యే ఎన్నం శ్రీనివాస్ రెడ్డి, వనపర్తి ఎమ్మెల్యే తూడి మెగారెడ్డి, డిఎఫ్ఓ రోహిత్ గోపిడి, అచ్చంపేట ఆర్డీఓ మాధవి వివిధ శాఖల అధికారులు పుష్పగుచ్చంతో ఆయనకు ఘన స్వాగతం పలికారు

నేడు పెద్ద కార్పాములలో రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్

నవ తెలంగాణ- పెద్దకొత్తపల్లి



నేడు 25 జూన్ 2024 మంగళవారం మండల పరిధిలోని పెద్ద కార్పాముల గ్రామంలోని క్లస్టర్ రైతు వేదికలో రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహిస్తున్నట్లు మండల ఇంచార్జ్ వ్యవసాయ అధికారి శ్రీరామ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ అధికారి తుమ్మల నాగేశ్వరరావు రైతులతో ముఖాముఖి మాట్లాడుతారని అలాగే రైతు భరోసా పథకం విధి విధానాల ప్రక్రియలో భాగంగా నేరుగా రైతులతో మాట్లాడి రైతుల సూచనలు, సలహాలు తీసుకుంటారని ఆయన తెలిపారు. ఇట్టి కార్యక్రమానికి మండలంలోని అన్ని గ్రామాల రైతులు పాల్గొని వారి సూచనలు, సలహాలు ఇచ్చి రైతు నేస్తం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మండల ఇన్చార్జివ్యవసాయ అధికారి శ్రీరామ్, మండల రైతులను కోరారు.

రైతు పక్షపాతి రేవంత్ రెడ్డి..



నవతెలంగాణ - వెల్దండ

రైతు సంక్షేమం కోరె రైతు పక్షపాతి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనీ కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. సోమవారం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏకకాలం 2 లక్షల రుణమాఫీ ప్రకటించడం పట్ల శ్రీశైలం హైదరాబాద్ జాతీయ రహదారిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాల అభిషేకం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరై రేవంత్ రెడ్డి చిత్రపటానికిస్థానిక రైతులతో కలిసి పాలభిషేకం చేశారు. రైతుల మేలు కోసం తెలంగాణ ప్రభుత్వం పనిచేస్తున్న అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మోతిలాల్, మాజి సర్పంచ్ యెన్నం భూపతి రెడ్డి, నాయకులు పర్వత్ రెడ్డి , సజీవ్ యాదవ్ , జయ ప్రకాష్, మట్ట వెంకటయ్య గౌడ్, ఎర్ర శీను, అలీ, రషీద్, కృష్ణ , హామీద్, కడు రామ్, శేఖర్, శ్రీనివాస్ యాదవ్, రమేష్ , పంతు తదితరులు పాల్గొన్నారు.

బాల్య వివాహాల నిర్మూలనపై అవగాహన.

నవతెలంగాణ- అచ్చంపేట

నేటి సమాజంలో బాల్య వివాహాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా కృషి చేయాలని కోనేరు సంస్థ మండల కోఆర్డినేటర్ శ్రీనివాస్ యాదవ్ గ్రామపంచాయతీ కార్యదర్శి వెంకటేష్ లు సూచించారు. సోమవారం లింగాల మండల పరిధిలోని అప్పాయిపల్లి శ్రీరంగాపూర్ గ్రామాలలో కోనేరు స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో బాల్య వివాహాల వచ్చే అనర్థాలు ఆరోగ్య సమస్యల పైన పల్లె ప్రజలకు అవగాహన కల్పించారు. బాల్య వివాహాలను ప్రోత్సహించిన వారికి బాల్య వివాహ నిరోధక చట్టం ప్రకారంగా జైలు శిక్షతోపాటు లక్ష రూపాయలు జరిమానా విదంతరం జరుగుతుందని హెచ్చరించారు. కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు సువర్ణ , సలెమ్మ, ఆశ కార్యకర్తలు భాగ్యమ్మ , తేజశ్రీ, గ్రామస్తులు రాము, సలేశ్వరం, యాదయ్య తదితరులున్నారు .

గుర్తు తెలియని వ్యక్తి శవం లభ్యం

నవతెలంగాణ-తెలకపల్లి

గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలో చోటుచేసుకుంది ఎస్సై బి నరేష్ అందించిన వివరాల ప్రకారం మండల కేంద్రంలోని దాసుపల్లి గ్రామానికి వెళ్లే దారిలో హై టెన్షన్ పవర్ లైన్ పక్కన నెమలి చెట్టుకు ఉరి వేసుకుని గుర్తుతెలియని వ్యక్తి(42).మృతి చెందినట్లు సోమవారం స్థానికులు గుర్తించి సమాచారం ఇవ్వడంతో అక్కడికి వెళ్లి చూడగా మృతదేహం దాదాపు 5 రోజుల క్రితం మరణించినట్లు తెలుస్తుందని తెలిపారు. మృతదేహం కుళ్ళిపోయినట్లు ఎస్ఐ తెలిపారు. మృతునికి తెల్లని చొక్కా నలుపు రంగు లుంగి, చేతికి గడియారం ధరించి ఉన్నాడని ఎస్సై తెలిపారు. పూర్తి సమాచారం కోసం ప్రయత్నిస్తున్నట్లు వారు తెలిపారు ఎవరైనా గుర్తిస్తే ఈ క్రింది నెంబర్లకు సమాచారం ఇవ్వాలని వారు తెలిపారు8712657715 ఎస్సై తెలకపల్లి,8812657711 సిఐ నాగర్ కర్నూల్ కు సమాచారం ఇవ్వాలని తెలిపారు.

పేదలకు నిత్యవసర సరుకులు పంపిణీ



నవతెలంగాణ అచ్చంపేట

లింగాల మండల పరిధిలోని పద్మనాపల్లి గ్రామంలో గామా ఫౌండేషన్ ఆధ్వర్యంలో రేషన్ కార్డు ఉన్న పేదలకు నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. ఫౌండేషన్ సీఈఓ దుర్గాప్రసాద్ ఆదేశాల మేరకు ఫౌండేషన్ లో సభ్యత్వం ఉన్న పేదలకు 532 రూపాయల విలువగల సరుకులు జీవన భృతి కింద వెయ్యి రూపాయలు ప్రతినెల ఇవ్వడం జరుగుతుందని సీఎంఓ బొజ్యా నయక్ తెలిపారు. నాగర్ కర్నూల్ గద్వాల మహబూబ్నగర్, వనపర్తి, కరీంనగర్, నారాయణపేట, జిల్లాలలో ఫౌండేషన్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు విస్తరించడం జరుగుతుందని వారు తెలిపారు.

26న గ్రామ పంచాయతీ కార్మికులు జిల్లా కలెక్టరేట్ ముట్టడి.

నవతెలంగాణ పెద్దకొత్తపల్లి



ఈనెల 26 జూన్ 2024 బుధవారం నాగర్ కర్నూల్ లోని జిల్లా కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడి కార్యక్రమం చేపట్టడం జరిగిందని సిఐటియు మండల కన్వీనర్ ఇంద్ర కంటి బాలస్వామి ఒక ప్రకటనలో తెలిపారు. గత ఐదు నెలల నుంచి గ్రామపంచాయతీ కార్మికులకు నెలసరి వేతనం చెల్లించడం లేదని, గత ప్రభుత్వంలో ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో బిఆర్ఎస్ ప్రభుత్వం విఫలం చెందిందని ఇప్పుడు వచ్చిన ప్రభుత్వం కూడా గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను పట్టించుకోవడంలేదని ఆయన అన్నారు. అదేవిధంగా గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు తీర్చాలంటూ గ్రామపంచాయతీ రాష్ట్ర సిఐటియు ఆదేశాల పిలుపు మేరకు గ్రామపంచాయతీ కార్మికులు నాగర్కర్నూల్ జిల్లా కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమం చేపట్టిందని ఆయన అన్నారు. ఈ కలెక్టరేట్ ముట్టడికి మండలంలోని అన్ని గ్రామ పంచాయతీ కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

డిప్యూటీ సీఎం, మంత్రికి ఘన స్వాగతం..

నవ తెలంగాణ వెల్దండ



తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ,రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు కు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు సోమవారం ఘన స్వాగతం పలికారు. శ్రీశైలం పుణ్యక్షేత్రానికి వెళు న్న రాష్ట్ర డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కను మండలంలో హైదరాబాద్ జాతీయ రహదారిపై పూలమాలలో వేసి ఘనంగా శాలువాలతో సత్కరించారు. అనంతరం కుడలిలోని అంబేద్కర్ విగ్రహానికి డిప్యూటీ సీఎం పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మోతిలాల్, మాజి సర్పంచ్ యెన్నం భూపతి రెడ్డి, నాయకులు పర్వత్ రెడ్డి , సజీవ్ యాదవ్ , జయ ప్రకాష్, మట్ట వెంకటయ్య గౌడ్, ఎర్ర శీను, అలీ, రషీద్, కృష్ణ , హామీద్, కడు రామ్, శేఖర్ , శ్రీనివాస్ యాదవ్, రమేష్ , పంతు తదితరులు పాల్గొన్నారు.

బొగ్గు గనుల వేలం వెంటనే ఆపాలి

- అర్హులైన పేదలకు ఇళ్ల స్థలాలను వెంటనే కేటాయించాలి.
- రైతులకు ఎరువులు అందుబాటులో ఉంచాలి.
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్ధం పర్వతాలు

నవ తెలంగాణ- వంగూరు



అర్హులైన పేదలకు ఇండ్ల స్థలాలను కేటాయించాలని, రైతులకు అందుబాటులో ఎరువులను ఉంచి ఆదుకోవాలని బొగ్గు గనుల వేలం వెంటనే ఆపాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్ధం పర్వతాలు అన్నారు. వంగూరు మండలంలో జరిగిన రాజకీయ శిక్షణ తరగతులకు హాజరై ఆయన మాట్లాడారు. అక్కడక్కడ ఎరువులు విత్తనాలు నక్కిలివి రావడంతో రైతులను మోసాలకు గురిచేస్తున్న సందర్భాలు చాలా ఉన్నాయన్నారు. దీనిపై వ్యవసాయ అధికారులు ప్రత్యేక దృష్టి సాధించి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. గత రెండు, మూడు వారాల కిందట పత్తి విత్తనాలు తెచ్చి నాటితే ఇప్పటివరకు కూడా మొల కెత్తక రైతులు అప్పుల పాలవుతున్న సందర్భాలు ఉన్నాయన్నారు. ఉపాధి కూలీలకు రెండు మూడు నెలల బిల్లులు రాక పూట గడిచేదేట్ల అని ప్రశ్నించారు.కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు చింత ఆంజనేయులు, మండల కార్యదర్శి బాలస్వామి, జాజాల కార్యదర్శి అశోక్, మండల కమిటీ సభ్యులు శివరాములు, బాలయ్య, కల్వకుర్తి మండల నాయకులు జగన్, సాయిలు, లక్ష్మయ్య వెంకటయ్య, రామకృష్ణ, సత్యనారాయణ, పరశు రాములు, ఉన్నారు.

మధ్యాహ్న భోజనం కార్మికులకు కనీస వేతనం రూ .25వేలివ్వాలి

- సీఐటీయూ జిల్లా నాయకులు ఎస్. మల్లేష్

నవతెలంగాణ- అచ్చంపేట



ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం ఉండి పెడుతున్న కార్మికులకు కనీస వేతనం 25000 ఇవ్వాలని సిఐటియు జిల్లా నాయకులు ఎస్ మల్లేష్ డిమాండ్ చేశారు. రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ఆర్డిఓ కార్యాలయంలో మధ్యాహ్న భోజన కార్మికులు ధర్నా నిర్వహించారు. సందర్భంగా ఎస్ మల్లేష్ మాట్లాడారు.గత 23 సంవత్సరాలుగా విద్యార్థులకు మధ్యాహ్న భోజనం కార్మికులు వండి పెడుతున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు మధ్యాహ్న భోజన కార్మికులకు అధికారంలోకి వస్తే .. నెలకు రూ.10.వేలా రూపాయలు ఇస్తామని హామీ ఇచ్చారు. అధికారంలోకి వచ్చి 8 నెలలు అవుతున్న అమలు చేయడం లేదన్నారు.మధ్యాహ్న భోజన కార్మికులు పిల్లలకు గుడ్లు , కూరగాయలు వడ్డీలకు అప్పు తెచ్చి పిల్లలకు భోజనం పెడుతు న్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అంగన్వాడి కేంద్రాలకు ప్రభుత్వం ఏ విధంగా గుడ్లు సరఫరా చేస్తుందో అదే విధంగా ప్రభుత్వ పాఠశాలలకు మధ్యాహ్న భోజనానికి గుడ్లు సరఫరా చేయాలని డిమాండ్ చేశారు.సిలిండర్ సౌకర్యం లేకపోవడంతో కట్టెల పొయ్యి మీద వంట చేస్తూ.. కళ్ళు మసకలు వాడుతు న్నాయని కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని అన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్



ప్రభుత్వం సిలిండర్లు ఇవ్వాలని మార్కెట్లో ఒక కోడిగుడ్డు రూ.7 రూపాయలకు విక్రయిస్తున్నారు. కానీ ప్రభుత్వం ఒక విద్యార్థికి రూ.4 చెల్లించడం అన్యాయమని , ఒక్కొక్క విద్యార్థికి రూ.10 రూపాయలు చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మధ్యాహ్న భోజన కార్మికులు మంగమ్మ , రాములమ్మ, సాయిలమ్మ గోరమ్మ హన్సీ అలివేల ,మౌనిక తదితరులు ఉన్నారు.

కల్వకుర్తి : మధ్యాహ్న భోజన కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు డిమాండ్ చేశారు. పట్టణంలోని ఆర్డీవో కార్యాలయం ఎదుట సిఐటియు ఆధ్వర్యంలో సోమవారం ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆంజనేయులు మాట్లాడుతూ మధ్యాహ్న భోజన కార్మికులకు కనీస వేతనం 25 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్మికులకు సకాలంలో బిల్లులు చెల్లించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. వంట చేసే కార్మికులకు నెలకు పదివేలు ఇవ్వాలని కోరారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా మధ్యాహ్న భోజన పథకానికి బడ్జెట్లో నిధులు కేటాయించాలని కోరారు. మధ్యాహ్న భోజన కార్మికులకు ప్రమాద బీమా, ఈఎస్ఐ, ఈపీఎఫ్ సౌకర్యం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం డిమాండ్లతో కూడిన అవినీతి పత్రాన్ని ఆర్డిఓ కార్యాలయం అధికారికంగా చేశారు. ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన కార్మికులు నిర్మలమ్మ, లక్ష్మి, యాదమ్మ, అన్నపూర్ణ, నిర్మల, శ్రీనివాసులు, తిరుపతయ్య, కమలమ్మ తదితరులు పాల్గొన్నారు.

గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికులకు పెండింగ్ వేతనాలు చెల్లించాలి

- రైతు సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గోపాస్ లక్ష్మణ్

నవతెలంగాణ-తెలకపల్లి



గ్రామపంచాయతీ కార్యాలయంలో పనిచేస్తున్న ఉద్యోగ కార్మికులకు పెండింగ్లో ఉన్న వేతనాలను వెంటనే చెల్లించాలని రైతు సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గోపాల లక్ష్మణ్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ కార్మికులతో కలిసి ఎంపీడీవో కార్యాలయానికి చేరుకుని ఎంపీడీవో కు కార్మికుల వేతనాలు పలు సమస్యల పరిష్కారంపై వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికులు అత్యధికంగా దళిత సామాజిక బడుగు బలహీన వర్గానికి చెందిన వారు ఉన్నారని రెక్క ఆడితే గాని డొక్కాడని పరిస్థితులలో వారి కుటుంబాలతో జీవనం సాగిస్తుంటారని అలాంటివారు గ్రామపంచాయతీలో ఉద్యోగా కార్మికులుగా ప్రభుత్వానికి ప్రజలకు సేవలందిస్తుంటే ప్రభుత్వాలు గ్రామ పంచాయతీ ఉద్యోగ కార్మికులను పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం లాగా వ్యవహరిస్తే గత ప్రభుత్వానికి చెప్పిన బుద్ధి ఈ ప్రభుత్వానికి కూడా చెప్పాల్సి వస్తుందని అన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా చిత్తశుద్ధితో కార్మికులకు వెంటనే బకాయి వేతనాలను చెల్లించాలని కోరారు. లేనియెడల ఈనెల 26 న జిల్లా కలెక్టర్ కార్యాలయం ముట్టడిస్తామని వారు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ ఉద్యోగుల కార్మిక సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ తుమ్మ మహేష్, మండల ఉపాధ్యక్షులు వీరస్వామి,మండల సహాయ కార్యదర్శి రామకృష్ణ, సీపీఐ(ఎం) మండల నాయకులు విజయ్ గౌడ్ ,కేవీపీఎస్ మండల సభ్యులు భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

అంజన్న ఆలయంలో అర్చకుల నిలువుదోపిడీ..

- చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కు ఫిర్యాదు.

నవతెలంగాణ - ఊరుకొండ



నాగర్ కర్నూల్ జిల్లా ఊరుకొండ మండలం ఊరుకొండ పేట గ్రామపంచాయతీ పరిధిలోని శ్రీ పబ్బతి ఆంజనేయస్వామి దేవాలయంలో ప్రధాన అర్చకులమని భక్తులను నిలువు దోపిడీ చేస్తున్న ఊరుకొండ పేట గ్రామానికి చెందిన అర్చకులపై చర్యలు తీసుకోవాలని సోమవారం ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ కు గ్రామ ప్రజలు ఫిర్యాదు చేశారు. ప్రతి మంగళవారం శనివారం ఆలయానికి వచ్చే భక్తుల వద్ద ముక్కు పిండి అధిక డబ్బులు వసూలు చేస్తున్నారని.. సత్యనారాయణ స్వామి వ్రతాల వద్ద టికెట్ తో పాటు అర్చకులకు ప్రత్యేకంగా 200/- నుండి 500/- రూపాయలు ఇవ్వాల్సిందేనని.. ద్విచక్ర వాహనాల వద్ద టికెట్ తో పాటు 500/- నుండీ 1000/- రూపాయల వరకు వసూలు చేస్తున్నారని.. వాహన పూజ కోసం కార్లు, డీసీఎంలు, లారీలు, ఆర్టీసీ బస్సులు వస్తే 2వేలు లేదా 3వేలు ఇవ్వాలంటూ భక్తులతో వాదనకు దిగుతారని.. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు పలుమార్లు ఫిర్యాదు చేసిన ఆలయ నిర్వాహకులు తీవ్ర నిర్లక్ష్యం వహిస్తూ ఏమాత్రం పట్టించుకోవడంలేదని జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదులో పేర్కొన్నారు. ప్రధాన హుండీ వద్ద భక్తులు డబ్బులు ఉండిలో వేయకుండా ఉండి పైన హారతి పళ్లెం పెట్టి డబ్బులు తమకే ఇవ్వాలన్నట్లు హారతి పళ్లెం చూపిస్తారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఆరోగ్యం బాగాలేక.. మానసిక స్థితి బాగా లేక.. పిల్లలు కాక.. ఎంతో మంది భక్తులు ఆలయానికి వస్తే వారికి 11 రోజులు, 21 రోజులు, 41 రోజులు ఆలయం వద్దనే ఉండాలని.. మీకు భూత ప్రేత పిశాచాలు పట్టాయని.. మీకు ఎవరో చేతబడి చేశారని.. కట్టు కథలు చెప్పి భక్తుల వద్ద అందినంత దండుకుంటున్నారని ఫిర్యాదులో ఆరోపించారు. అంజన్న ఆలయంలో అర్చనలు అభిషేకాలు ప్రత్యేక పూజలు సత్యనారాయణ స్వామి వ్రతాలు నిర్వహిస్తూ.. ఆదివారం తెల్లవారుజామున ఆలయ సమీపంలో ఉన్న వినాయకుడి దేవాలయం వద్ద అర్చకుడు తిష్ట వేసి భక్తులకు 100 నుండి 200 వరకు టోకెన్లు ఇచ్చి ఒక్కొక్కరి వద్ద గవ్వలు వేసి.. రచ్చ రేకులు. తాయితలు నిమ్మకాయలు అంటూ.. రూ.1000 నుండి 2000 వరకు వసూలు చేస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ విషయంపై ఆలయ కార్యనిర్వా హన అధికారికి పలుమార్లు ఫిర్యాదు చేసిన ఏమాత్రం పట్టించుకోవడంలేదని కలెక్టర్ కు విన్నపి ంచారు. ఆలయంలో భక్తులను నిలువు దోపిడి చేస్తున్న అర్చకు లపై నిర్లక్ష్యంగా వివరిస్తున్న ఆలయ కార్య నిర్వహణ అధికారిపై శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కు తెలిపారు. ఫిర్యాదు చేసినవారిలో ఊరుకొండ పేట గ్రామానికి చెందిన దండోద్కర్ నాగోజి, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

పంట సర్వే

నవతెలంగాణ-బిజినేపల్లి

మండలంలోని గంగారంగ్రామంలో వ్యవసాయ విస్తరణ అధికారి ఫరీద్ పాషా సర్వే నెంబర్ వారిగా పంటలనమోదు చెయ్యడం జరిగింది. రైతులు సర్వే నెంబర్ వారీగా ఎం ఎం పంటలు వేశారో సర్వే నెంబర్ వారిగా మొఖా మీదకి వచ్చి నమోదు చెయ్యడం జరిగింది. వ్యవసాయ అధికారులు పొలాల దగ్గరికి వచ్చినప్పుడు రైతులు యే పంటలు యే సర్వే నెంబర్ ల వేశారో పొలం దగ్గరే నమోదు చేయించుకోవాలని తెలిపారు. ఈ పంటల నమోదు చెయ్యడం వలన పంటల కొనుగోలులో అగ్రికల్చర్ ఇన్కమ్ సర్టిఫికెట్ ఇచ్చేటప్పుడు ఈ పంటల నమోదు ను ఆన్లైన్ లో చూసాకే పంట కొనుగోలు కానీ అగ్రి ఇన్కమ్ సర్టిఫికెట్ కానీ ఇస్తారని తెలియజేశారు.కార్యక్రమంలో గ్రామ రైతులు పాల్గొన్నారు

సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

నవతెలంగాణ -కల్వకుర్తి

కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు రైతులకు ఒకేసారి రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేయడానికి రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలపడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ కల్వకుర్తి పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద సోమవారం స్థానిక కాంగ్రెస్ నాయకులు సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. మాజీ సర్పంచ్ ఆనంద్ కుమార్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, చంద్రకాంత్ రెడ్డి తదితరులు పాల్గొని సీఎంతో పాటు మంత్రుల చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డికి అనుకూలంగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణానికి చెందిన పలువురు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

కార్మికులను వేతనాలు పెంచాలంటూ జిల్లా ఆస్పత్రి ముందు ధర్నా

నవతెలంగాణ -నాగర్ కర్నూల్ రూరల్

-నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ఎస్ఎస్సి ఏజెన్సీ ద్వారా విధులు నిర్వహిస్తున్న కార్మికుల వేతనాలు పెంచాలని ఏఐటీయూసీ ఆధ్వర్యంలో సోమవారం నాగర్ కర్నూల్ జిల్లా జనరల్ ఆసుపత్రి ముందు సమ్మె బాట చేపట్టారు. దీనితో ఆందోళన చేపడుతున్న పాశుద్ధ్య, సెక్యూరిటీ పేషంట్ కేర్, కార్మికులతో ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ రఘు చర్చలు జరిపారు. అయినప్పటికీ తమ బతుకులు చూడండి సార్ అంటూ వేడుకొంటూ సమ్మె విరమించేది లేదని భీష్మించి సమ్మెను కొనసాగించారు. ఈ సందర్భంగా ఏఐటియుసి తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) రాష్ట్ర కార్యదర్శి.పి.సురేష్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో అన్ని ఏజెన్సీలలో పనిచేస్తున్న కార్మికులకు పెరిగిన వేతనాలు ఇస్తుండగా, నాగర్ కర్నూల్ జనరల్ ఆస్పత్రిలోని ఏజెన్సీ వారు పెరిగిన వేతనాలు ఇవ్వకుండా కేవలం 7600/- మాత్రమే ఇస్తున్నారన్నారు.ఇంత పెద్ద జిల్లా ప్రధాన ఆస్పత్రిలో కేవలం 30 మంది కార్మికులతో తీవ్ర పని ఒత్తిడి కలిగించి ఎక్కువ పనులు చేయించుకుంటున్నారని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే జిల్లా ప్రధాన ఆస్పత్రి వైద్య అధికారి, స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ రాజేశ్వర్ రెడ్డి, నాగర్ కర్నూల్ ఎంపీ డాక్టర్ మల్లు రవి, జిల్లా కలెక్టర్ స్పందించి ఆసుపత్రి కార్మికుల పక్షాన నిలబడి కార్మికుల సంఖ్య, జీతాల పెంపు విషయంపై న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి మారేదు శివశంకర్, ఏఐటీయూసీ నాయకులు తుమ్మల శివుడు సురేష్ ఆసుపత్రి కార్మికులు మణెమ్మ గౌరమ్మ బాలకిష్టమ్మ, నాగమణి ,సంతోషమ్మ ,రేణుక,మహేశ్వరి, అజ్మీర, రంజాన్ బీ,మన్నెమ్మ, అలివేలమ్మ,రాధా, బూరన్ బీ,శిరిష, జ్యోతి,మనెమ్మఆలీ, రాజ్ గౌడ్,యాదగిరి, ఖలీల్,నిరంజన్, వెంకటేష్, నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.

నిబంధనలు పాటించని ప్రైవేట్ స్కూల్స్ పై చర్యలు తీసుకోవాలనీ వినతి..

నవ తెలంగాణ- వెల్దండ



వెల్దండ మండల కేంద్రంతో పాటు , మండల పరిధిలోని ఆయా గ్రామాలలో ఉన్న ప్రైవేటు పాఠశాలలలో ప్రభుత్వం నిబంధనలకు వ్యతిరేకంగా ఫిట్ నెస్ లేని బస్సులు , అడ్మిషన్ ఫీజు , అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని విద్యార్థి సంఘాల నాయకులు సోమవారం మండల విద్యాధికారి శంకర్ నాయక్ వినతిపత్రం అందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రైవేటు విద్యాసంస్థల్లో యజమాన్యం వారి ఇష్టాను సారంగా అధిక ఫీజులు అసలు చేస్తున్నారని వారు వినతిలో పేర్కొ న్నారు. అడ్మిషన్ ఫీజు, పుస్తకాలు డ్రస్సుల పేరిట ఆర్థిక దోపిడీకి పాల్పడు తున్నారనిఆరోపించారు..కార్యక్రమంలో పీడీఎస్యూ రాష్ట్ర నాయకులు సంతోష్, గిరిజన విద్యార్థి సంఘం మండల అధ్యక్షుడు రాహుల్ పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి నేతల పరామర్శ..

నవతెలంగాణ- వెల్దండ

వెల్దండ మండల పరిధిలోని బొల్లంపల్లి గ్రామానికి చెందిన సత్తూరి జంగయ్య అనారోగ్యంతో మృతి చెందారు. జంగయ్య కుటుంబాన్ని వెల్దండ మాజీ సర్పంచ్ భూపతి రెడ్డి , సింగిల్ విండో మాజీ వైస్ చైర్మన్ సంజీవ్ కుమార్ యాదవ్, జియగూడ సంఘం అధ్యక్షుడు జక్కుల చిన్న జంగయ్య యాదవ్ , నాయకులు అలీ సోమవారం పరామర్శించి ఓదార్చారు. జంగయ్య మృత దేహం పై పూలమాలవేసి నివాళులు అర్పించారు. కుటుంబాన్ని అన్ని విధాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు.

పోడు భూమిలో ఇసుక దందా వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలి

- రైతు బాధితుడు మూడవ దశరథం

నవతెలంగాణ- కొల్లాపూర్



సాగు చేసుకుంటున్న పోడు పట్టా పొలంలో పక్కనే ఉన్న వాగులో ఎలాంటి పర్మిషన్ లేకుండా అక్రమంగా ఇసుక దందా వ్యాపారం చేస్తూ ఫారెస్ట్ చెట్లను నరికి భూములను ఆక్రమిస్తున్న వ్యక్తులపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు చేయాలని రైతు బాధితుడు మూడవ దశరథం తండ్రి బొజ్జయ సోమవారం నాగర్ కర్నూల్ కలెక్టర్ కార్యాలయంలో ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా బాధితుడు దశరథం మాట్లాడుతూ కొల్లాపూర్ మండల పరిధిలోని ముక్కుడిగుండం గ్రామం పరిధిలోని గేమ్ నాయక్ తండ పోడు పట్టా భూమిలో వ్యవసాయం సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. అట్టి భూమిలో ముక్కిగుండం గ్రామానికి చెందిన వ్యక్తులు ముద్రకొల్ల లింగస్వామి ఒరే లింగస్వామి వీళ్ళిద్దరూ కలిసి నా యొక్క భూమి లో రాత్రులు జెసిబి ట్రాక్టర్ తో అక్రమంగా ఇసుక తరలించడం జరిగింది నా భూమి వ్యవసాయానికి కూడా పనికి రాకుండా చేశారు అడ్డుకుంటే నాపై దాడి చేయగా జరిగింది. బూతులు మాట్లాడుతూ కులం పేరుతో దూషిస్తూ నిన్ను చంపివేస్తామంటూ బెదిరిస్తూ పొలం అమ్మేసి వెళ్లిపొమ్మని భయపెట్టడం జరుగుతుందన్నారు. భూమిలో సమీపంలో ఉన్న చుట్టుపక్కల వాగులో కూడా ఇసుక దందా వ్యాపారం ఇసుక డంపింగ్ చేసుకుంటున్నారు. ఫారెస్ట్ కు సంబంధించిన భూముల కూడా పెద్ద చెట్లు చాలా నరికివేసి దౌర్జన్యం గా ఫారెస్ట్ భూమిని ఆక్రమించుకుంటున్నారు .అధికారులు అందరూ మా చేతుల్లో ఉన్నారని నాయకులు మేము చెప్పినట్లే వింటారని నీవు కూడా చెప్పినట్లు వినాలని భయభ్రాంతులను గురి చేస్తున్నారు. వీరి వల్ల నాకు ఏనాడైనా ప్రాణహాని ఉంది వీరిపై చట్టపరమైన చర్యలు తీసుకొని న్యాయం చేయగలరని కలెక్టర్ ని కోరారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నారాయణపేట
మంగళవారం | జూన్ 25, 2024 | www.navatelangana.com

చెంచు ఈశ్వరమ్మను పరామర్శించిన ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు

నవతెలంగాణ - వనపర్తి రూరల్



హైదరాబాద్ నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న కొల్లాపూర్ మండలం మొలచింతలపల్లి గ్రామానికి చెందిన చెంచు ఈశ్వరమ్మను ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు జిల్లాల చిన్నారెడ్డి సోమవారం పరామర్శించారు. ఆమె భర్త ఈదన్న, వారి పిల్లలతో దాడీ జరిగిన ఘటనపై వివరాలు అడిగి తెలుసు కున్నారు. ప్రభుత్వం తరఫున న్యాయం చేస్తానని వారికి మనోధైర్యాన్ని ఇచ్చారు. మెరుగైన చికిత్స అందించాలని డాక్టర్లకు సూచించారు.

కలెక్టర్‌కు ఘన సన్మానం

నవతెలంగాణ - వనపర్తి రూరల్



వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో సోమవారం కలెక్టర్ ఆదర్శ్ సురభిని మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఆయన వెంట మండల అధ్యక్షులు , పట్టణ అధ్యక్షులు అనుబంధ సం ఘాల అధ్యక్షులు , ముఖ్య నాయకులు , కార్యకర్తలు ఉన్నారు.

మధ్యాహ్న భోజన కార్మికులకు ..

- సీఐటీయూ జిల్లా అధ్యక్ష , కార్యదర్శులు జీ. వెంకట్రామరెడ్డి, బాల్‌రామ్

రూ.10వేల వేతనం చెల్లించాలి



నవతెలంగాణ - నారాయణపేట

కాంగ్రెస్ ఎన్నికల మేనిపేస్టోలో ఇచ్చిన హమీ మేరకు .. మధ్యాహ్న భోజన కార్మికులకు గౌరవ వేతనం రూ.10 వేలు చెల్లించాలని సీఐటీయూ జిల్లా అధ్యక్ష , కార్యదర్శులు జీ. వెంకట్రామరెడ్డి, బాల్‌రామ్‌లు డిమాండ్ చేశారు. సోమవారం మధ్యాహ్న భోజన కార్మికుల పెండింగ్ బిల్లులు, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హమీ ప్రకారం మధ్యాహ్న భోజన కార్మికులకు రూ. 10వేల గౌరవ వేతనం వెంటనే అమలు చేయాలని కోరుతూ జిల్లా కేంద్రంలోని మున్సిపల్ పార్క్ వద్ద సీఐటీయూ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాలో సీఐటీయూ జిల్లా అధ్యక్ష , కార్యదర్శులు పాల్గొని మాట్లాడారు. తెలంగాణ మధ్యాహ్న భోజన కార్మిక సంఘం రాష్ట్ర శాఖ పిలుపు మేరకు.. అన్ని కలెక్టరేట్ల ఎదుట ధర్నా నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. నేలల తరబడి బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని పేర్కొన్నారు. యూనిఫారాలు, ఈఎస్ఐ, పీఎఫ్ తదితర చట్టబద్ధమైన సౌకార్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు.వంటపాత్రలు, సిలిండర్ సబ్సిడీతో ఇవ్వాలన్నారు. ఎలాంటి షరతులు లేకుండా బ్యాంకు రుణాలు ఇవ్వాలని కోరారు. అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని డిప్యూటీ తహసీల్దార్ నారాయణ, జిల్లా విద్యా అధికారి కార్యాలయం నుంచి వచ్చిన యాదయ్యశెట్టి లకు సమర్పించారు. ఈ కార్యక్ర మంలో సీఐటీయూ జిల్లా నాయకులు జోషి, మధ్యహ్న భోజన కార్మిక సంఘం జిల్లా నాయకులు జయంతి, తిరుపతమ్మ, మణిమాల, వెంకటమ్మ, రాధ, యాదమ్మ తదితరలు పాల్గొన్నారు.

ప్రజావాణి దరఖాస్తులను పరిష్కరించాలి

- కలెక్టర్ సిక్తా పట్నాయక్



నవ తెలంగాణ - నారాయణపేట

ప్రజావాణి, ప్రజాదర్బార్ కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని కలెక్టర్ సిక్తా పట్నాయక్ అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు తీసుకున్న తర్వాత తొలిసారి సోమవారం కలెక్టర్ ఛాంబర్ సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని మాట్లాడారు. జిల్లా పరిధిలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజలు తమ సమస్యల పై దరఖాస్తు చేసుకున్నారని తెలిపారు. సమర్పించిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని వివిధ ప్రభుత్వ శాఖల అధికారులకు సూచించారు.ప్రజావాణి కార్యక్రమానికి ప్రజలు ఎక్కువ సంఖ్యలో రావడంతో మధ్యాహ్నం రెండున్నర గంటల వరకు కలెక్టర్ ఓపికగా ప్రజలు తీసుకు వచ్చిన దరఖాస్తులన్నిటిని స్వీకరించారు. ప్రజావాణి కార్యక్రమ ంలో మొత్తం 75 దరఖాస్తులు వచ్చాయన్నారు. ఎక్కువ శాతం భూ సమస్య లకు సంబంధించినవే ఉన్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, ఆర్.డీ.ఓ. మధుమోహన్, జిల్లా అధికారులు, పాల్గొన్నారు.

ఎన్ ఎం సీ సభ్యులతో కలెక్టర్ భేటీ



నవతెలంగాణ - నారాయణపేట

నేషనల్ మెడికల్ కౌన్సిల్‌కు (ఎన్ఎంసీ) సంబంధించిన ఐదుగురు సెంట్రల్ టీం సభ్యులతో సోమవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ వైద్యశాలలో జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా సెంట్రల్ టీమ్ సభ్యులతో కలెక్టర్ మెడికల్ కళాశాలకు సంబం ధించిన నియామకాలు, వివిధ అంశాలపై క్లుప్తంగా తెలిపారు. వైద్య కళాశాల నియామకాల ప్రక్రియ కొనసాగుతోందని అన్నారు.పార్లమెంట్ ఎన్నికల కోడ్ తో కొంత ఆలస్యమైందన్నారు. ఫ్యాకల్టీ రిక్రూట్మెంట్ పై తెలుసుకున్న కలెక్టర్ బయోమెట్రిక్ హాజరు, ఫ్యాకల్టీ, ప్రొఫెసర్, అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులకు నోటిఫికేషన్ ఇచ్చినందున త్వరలోనే నియమిస్తామన్నారు. మినిమం ఫ్యాకల్టీ ఏర్పాటు చేయాలని, ఇన్ఫెక్షన్ టీమ్ కాంటాక్ట్ బేస్ పై తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పూర్తి సహకారం అంది స్తోందన్నారు. జిల్లా అడ్మిస్ట్రేషన్ తరపున పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో నేషనల్ మెడికల్ కౌన్సిల్ టీం సభ్యులు, వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రామ్‌కిషన్, ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రంజిత్ కుమార్, డిఎం హెచ్‌ఓ డాక్టర్ కె.సౌభాగ్య లక్ష్మి, డాక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

సివిల్ ఫిర్యాదులు.. కోర్టు ద్వారా పరిష్కరించుకోవాలి : ఎస్పీ



నవ తెలంగాణ - నారాయణపేట

సివిల్ ఫిర్యాదులను.. కోర్టు ద్వారా పరిష్కరించుకోవాలని ఎస్పీ యోగేష్ గౌతమ్ సూచించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో బాగంగా వివిధ సమస్యలపై వచ్చిన ఫిర్యాదులను ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ బాధితుల నుంచి మొత్తం12 ఫిర్యాదులు వచ్చినట్లు తెలిపారు. వచ్చిన ఫిర్యాదులను చట్టప్రకారం పరిశీలించవలసిందిగా సంబంధిత పోలీస్ స్టేషన్ సీఐ, ఎస్ఐ లకు సూచించారు. భూములకు సంబంధించి ఎలాంటి సమస్యలున్న కోర్టు ద్వారానే పరిష్కరించుకోవాలని ఫిర్యాదుదారులకు సూచించారు. భూములకు సంబంధించిన గొడవలు పెట్టుకోరాదని అందరూ సామరస్యంగా మాట్లాడుకొని పరిష్కరించుకోవాలని కోరారు. అధికారులు బాధితులు తీసుకొవచ్చే ఎలాంటి ఫిర్యాదులు పెండింగ్లో ఉంచరాదని, వాటిని వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులకు సూచించారు. అలాగే ఫిర్యాదులు పెండింగ్లో ఉంటే వాటికి సంబంధించిన సమాచారాన్ని బాధితులకు తప్పకుండా తెలపాలని సూచించారు. శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా ప్రజా సమస్యల పరిష్కారానికి పోలీస్ శాఖ నిరంతరం పని చేస్తుందని, పోలీసులు ప్రజల మన్ననలు పొందే విధంగా విధులు నిర్వర్తించి ప్రజలకు సరైన న్యాయం అందించి భరోసా, భద్రత కల్పించాలని సూచించారు. ప్రస్తుతం అధునాతన టెక్నాలజీ పెరుగుతున్నందున సైబర్ నేరాలు కూడా పెరుగుతున్నాయని, ప్రజలు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. అత్యవసర సమయంలో డయల్ 100 లేదా 1930 కి కాల్ చేసి పోలీస్ వారికి సమాచారం ఇవ్వాలని కోరారు.



ఇద్దరు నిందితులకు రిమాండ్ : డీఎస్పీ





నవ తెలంగాణ - నారాయణపేట

తాళాలు వేసిన ఇండ్లనే టార్గెట్ చేసి దొంగతనానికి పాల్పడిన ఇద్దరు నిందితులను రిమాండ్‌కు తరలించినట్లు డీఎస్పీ ఎన్. లింగయ్య తెలిపారు. సోమవారం జిల్లా కేంద్రంలోని డీఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన వెల్లడించారు. నారాయణపేట జిల్లా మాగనూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని వర్కురు గ్రామంలో రెండు ఇండ్లలో దొంగతనాలకు పాల్పడిన వారి వివరాలను డీఎస్పీ తెలిపారు. ఈ నెల 20న అర్ధరాత్రి వర్కుర్ గ్రామంలో తాళం వేసిన ఇంటి తాళాలు పగులగొట్టి బంగారు నగలు,వెండి , నగదును అపహరించినట్లు పేర్కొన్నారు. వర్కుర్ గ్రామానికి చెందిన ఇంటి యజమాని బొజ్జ మొల్ల సుజాత ఫిర్యాదు మేరకు .. 21న మగానూర్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టి సోమవారం ఉదయం 7 గంటలకు మాగనూర్ పోలీసులు నమ్మదగిన సంచారం మేరకు.. నల్లగట్టు మారెమ్మ గుడి దగ్గరలో ఇద్దరు అనుమనితులైన వ్యక్తులను పట్టుకొని విచారించగా వారిలో ఒక వ్యక్తి వర్కూర్ గ్రామానికి చెందిన ఊరుముందర నరేశ్ కార్తీక్ తండ్రి లక్ష్మప్ప (24) ,ఆయన స్నేహితుడు కర్నూల్ జిల్లా దేవనకొనడ మండలం పీ కోట కొండ గ్రామానికి చెందిన బోయ వీరేంద్ర తండ్రి లేట్ ఉరుకుందు అనే ఇద్దరు గత 3 నెలలు గా పరిచయం ఏర్పడి ఇద్దరు కలిసి జల్సాలకు అలవాటు పడ్డారని, ఎలాగైనా డ బ్బులు సంపాధించాలనే ఉద్దేశంతో ఇద్దరు కలిసి 19-6-2024 వర్కూర్ గ్రామానికి వచ్చినట్లు తెలిపారు. అక్కడే రెండు రోజులు ఉండి రెక్కీ నిర్వహించి తాళాలు వేసిన ఇండ్లను అదునుగా చూసి వర్కూర్ గ్రామంలోని నరేష్ ఇంటి వెనకాల ఉన్న రెండు ఇండ్లలో తాళం వేసి ఉన్నాయి, అవి చూసి 20 న అర్ధరాత్రి ఇద్దరు కలిసి తాళాలు విరగగొట్టి దొంగతనానికి పాల్పడినట్లు పేర్కొన్నారు. వారి ఇంటిలో అందాజ 6 తులల బంగారం వాటి విలువ దాదాపు రూ.3 లక్షలు, 1.5 తులల వెండి , రూ.200 చిల్లర పైసలు , ఒక మొబైలు ఫోన్ అపహరించినట్లు తెలిపారు. మాగనూర్ పోలీసులు వారిని పట్టుకొని విచారించి వారివద్ద నుంచి 5.5 తు లాల బంగారూ ఆభరణాలు (నేకలెస్స్,లాంగ్ చైన్,కమ్మలు చిన్న ఉంగరం) 1.5 వెండి వస్తువులు , ఒక సాంసంగ్ మొబైలు ఫోన్, రూ.8,560 లు స్వాదీనం చేసుకొని అరెస్ట్ చేసి నారాయణపేట కోర్టు ముందు హాజరు పరిచి కోర్టు ఆదేశాల మేరకు.. వారిని జైల్ కు తరలించడం జరిగిందని డీఎస్పీ తెలిపారు. ఈ కేసును రెండు రోజుల్లో ఛేదించిన మక్తల్ సీఐ చంద్రశేఖర్, మాగనూరు ఎస్ఐ అబ్దుల్ ఖాదర్, హెడ్ కానిస్టేబుల్ గోపికృష్ణ, కానిస్టేబుల్స్ రవీందర్ సాయికుమార్, రాజశేఖర్‌లను డీఎస్పీ అభినందించారు. వారికి త్వరలో రివార్డు అందించనున్నట్లు ఈ సందర్భంగా ఎస్పీ తెలిపారు.

చెంచు ఈశ్వరమ్మకు న్యాయం చేయాలి

- పీఓడబ్ల్యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి విజయలక్ష్మి



నవతెలంగాణ - నారాయణపేట

చెంచు ఈశ్వరమ్మకు న్యాయం చేయాలని పీఓడబ్ల్యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి విజయలక్ష్మి డిమాండ్ చేశారు. సోమవారం నారాయణపేట జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో సోమవారం ప్రగతిశీల మహిళా సంఘం (పీఓడబ్ల్యూ) ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య వక్తగా పీఓడబ్ల్యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి హాజరై మాట్లాడుతూ నాగర్ కర్నూల్ జిల్లా కొల్లాపూర్ మండలం ముళ్లచింతపల్లి గ్రామంలో చెంచు మహిళా ఈశ్వరమ్మ పై ముగ్గురు దుండగులు అనేక చిత్ర హింసలు పెట్టి వారం రోజులు నిర్బంధించిన బండి వెంకటేష్, బండి శివ, సలేశ్వర్ తదితరులపై కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. చెంచు ఈశ్వరమ్మ భూమిని కౌలుకు తీసుకొని తీసుకున్న బండి వెంకటేష్, బండి శివ, సల్లేశ్వరం చెంచు ఈశ్వరమ్మను తన భూములో తనను కూలి చేసుకొని బతికే మహిళను వారం రోజులు ఇంట్లో బంధించి చిత్రహింసలకు గురి చేయడం దారుణమన్నారు. కనీసం మానవత్వం లేకుండా వ్యవహరించిన దుండ గులను వెంటనే శిక్షించాలని డిమాండ్ చేశారు. చట్టపరమైన చర్యలు తీసుకొని ఈశ్వరమ్మ కుటుంబానికి న్యాయం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రగతి శీల మహిళా సంఘం పీఓడబ్ల్యూ జిల్లా నాయకులు సునీత, సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ పార్టీ మండల కార్యదర్శి బీ.నరసింహ, అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ప్రశాంత్, జిల్లా ఉపాధ్యక్షులు వెంకట్రాములు, మండల అధ్యక్షులు హాజీ, మండల కార్యదర్శి వై. సాయిలు, చెంచు మాదాసు సంఘం నాయకులు రాఘవేందర్, కృష్ణ, పార్వతమ్మ, మణెమ్మ, ఎల్లమ్మ, బస్సమ్మ, విష్ణు, బాలప్ప, మణెమ్మ కథలప్ప, బాలరాజ్, హనుమంతు నాగేష్,నరసింహ, వెంకటప్ప, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

హమాలీ కార్మికులకు నూతన కూలి రేట్లు



మక్తల్ : మక్తల్ పట్టణంలో కూలిరేట్లు పెంచాలని హమాలీ కార్మికులకు ఇటీవల డిమాండ్ నోటీసు ఇవ్వడం జరిగింది. ఈ డిమాండ్ నోటీసు ప్రకారం.. 23 ఫర్టిలైజర్ అసోసియేషన్ యజమానులకు ,బజారు హమాలీ కార్మికుల మధ్య చర్చలు జరిగాయి. యూరియా , డీఏపీ బస్తాకు పాత రేటు రూ. 5.75 పైసలు ఉండేది. కొత్త రేటు రూ.6.35 పైసలు. మాములా ?45/-, వడ్ల బస్తాకు పాత రేటు 3/- ఉండేది. కొత్త రేటు 4/-, కాటన్ కు 3/- ఈ రకంగా రేట్లు ఇరువురు అంగీకరించారు. ఈ కూలి రేట్లు సోమవారం నుంచి అమలులోకి నిన్నటి నుంచి అమల్లోకి వచ్చాయి. ఈ చర్చలలో ఫర్టిలైజర్ అసోసియేషన్ తరపున మోహన్ రెడ్డి, సంగం బండ వెంకట్ రెడ్డి, హనుమంతు, ఆంజనేయులు, రాములు, రామ్ రెడ్డి, మహిపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. బజారు హమాలీ కార్మికుల తరపున ఐ ఎఫ్ టీ యూ జిల్లా అధ్యక్షులు ఎస్ కిరణ్, హమాలీ కార్మికులు లక్ష్మణ్, అయ్యప్ప,ఆనందు, నరసింహులు, మరాఠీ రాజు, మరారి నాగన్న, స్టైలా బ్, పాండు, మల్లేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల బదిలీల్లో.. ఇబ్బందులు తలెత్తకుండా చూడాలి

- పీఆర్‌టీయూటీఎస్



నవతెలంగాణ - నారాయణపేట

ఉపాధ్యాయుల బదిలీల్లో.. ఇబ్బందులు రాకుండా చూడాలని పీఆర్‌టీయూ టీఎస్ ప్రధాన కార్యదర్శి వై. జనార్ధన్‌రెడ్డి కోరారు. సోమవారం నారాయణపేట జిల్లాలో జరుగుచున్న ఉపాధ్యా యుల బదిలీలు, పదోన్నతుల ప్రక్రియను పరిశీలించడానికి వచ్చిన డీఎస్ఈ జేడీ మదన్ మోహన్ యాదవ్‌ను పీఆర్‌టీయూటీఎస్ ప్రధాన కార్యదర్శి వై. జనార్ధన్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయుల ప్రమోషన్‌లలో ఎలాంటి ఇబ్బందులు రాకుండా, బదిలీలలో ఏమైనా సాంకేతిక సమస్యలు వస్తే వెంటనే పరిష్కరించాలని కోరారు. ఎలాంటి ఇబ్బందులు రాకుండా నిబంధనలకు అనుగుణంగా చేద్దామని, అందరూ సహకరించగలరని డీఎస్ఈ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పీఆర్‌టీయూటీఎస్ నారాయణపేట జిల్లా అధ్యక్షులు పీ.నర్సింహారెడ్డి, ప్ర ధాన కార్యదర్శి వై.జనార్ధన్ రెడ్డి, గౌ అధ్యక్షులు లక్ష్మారెడ్డి, మద్దూర్ మండలం ప్రధాన కార్యదర్శి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

చిన్నారులకు అక్షరాభ్యాసం : ఎంఈఓ



నవ తెలంగాణ - ఊట్కూర్

ప్రభుత్వ పాఠశాలలు దేవాల యాలు వంటివి అని, అలాంటి దేవాలయాల్లో చిన్నా రులచే అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహి ంచడం హర్షణీయమని మండల విద్యాధికారి వెంక టయ్య అన్నారు. సోమవారం మండలంలోని నిడుగుర్తి గ్రామ ఎంపీయూపీఎస్ పాఠశాలలో మండల విద్యాధికారి వెంక టయ్య, కాంప్లెక్స్ ప్రధానోపా ధ్యాయులు కుసుమ చేతుల మీదుగా అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యా యులు లక్ష్మారెడ్డి ఆధ్వ ర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లి దం డ్రుల సమక్షంలో, వేద పండితుల సౌజన్యంలో సరస్వతి మాత పూజతో ఘనంగా నిర్వహించారు. ఈ సంద ర్భంగా మండల విద్యాధికారి మాట్లాడుతూ కేవలం పాఠ్యాంశం సంబంధ కార్యక్రమాలు కాకుండా ఇలా ంటి వినూత్న, సమాజ ఆలోచనలు ప్రతిబింభించే కార్యక్రమాలు చేసినప్పుడే ప్రభుత్వ పాఠశాల వైపు ఆకర్షితులై విద్యార్థుల సంఖ్య పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పద్మా, సునీత, వెంకటప్ప, సుజాత, సలాం, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

నాట్ విల్లింగ్ ఇచ్చిన వారు ప్రమోషన్‌కు అనర్హులు : డీఈఓ

నవతెలంగాణ - వనపర్తి రూరల్

ఉపాధ్యాయుల ప్రమోషన్స్‌కు సంబంధించి గతంలో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో ప్రమోషన్స్‌కు రెండు పర్యాయములు నాటు విల్లింగ్ ఇచ్చిన వారు తిరిగి ప్రమోషన్ పొందుటకు అర్హులు కారని జిల్లా విద్యాశాఖ అధికారి గోవిందరాజులు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ విషయంలో ఎవరైనా తిరిగి ప్రమోషన్‌కు దరఖాస్తు చేసుకున్నట్లయితే వారిపై సీసీఏ రూల్స్ ప్రకారంగా కఠిన చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. రెండు పర్యాయములు ప్రమోషన్స్‌కు నాటు విల్లింగ్ ఇచ్చినవారు స్వచ్ఛందంగా కార్యాలయమునకు రాతపూర్వకంగా తక్షణమే తెలిపాలని సూచించారు.

జీరో విద్యుత్ బిల్లు రాని వారికి .. మున్సిపాలిటీలో కౌంటర్ల ఏర్పాటు

నవతెలంగాణ - వనపర్తి రూరల్

ప్రజా పాలన కార్యక్రమంలో సేకరించిన దరఖాస్తులకు సంబంధించి జీరో విద్యుత్ బిల్లు రాని వారి వివరాలను నమోదు చేయుటకు మున్సిపల్ కార్యాలయంలో మూడు కౌంటర్లు ఏర్పాటు చేయడం జరిగిందని మున్సిపల్ కమిషనర్ తెలిపారు. మున్సిపల్ చైర్మన్ , వైస్ చైర్మన్ , కౌన్సిల్ ఎక్స్ అఫీషియ సభ్యులు కో ఆప్షన్ సభ్యులు ఈ విషయాన్ని గమనించి ప్రజలకు తెలిపాలని కోరారు.

చేనేత క్లస్టర్ మంజూరు

- జిల్లా చేనేత, జౌళి శాఖ అధికారి గోవిందయ్య

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

గద్వాల జిల్లాకు కేంద్ర ప్రభుత్వం చేనేత క్లస్టర్ ను మంజూరు చేసిందని, లక్కీ డిప్ ద్వారా కార్మికులను ఎంపిక చేయనున్నట్లు జిల్లా చేనేత, జౌళి శాఖ అధికారి గోవిందయ్య సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. కేంద్ర ప్రభుత్వ నియమాలకు అనుగుణంగా డిప్ ద్వారా ఎంపికైన కార్మికులు మోటరైజ్డ్ జాబ్ కార్డ్స్‌కు 10 శాతం లబ్ధిదారుని వాటాగా సప్లై చేసే సంస్థకు చెల్లించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. ఎంపికైన చేనేత కార్మికులు లబ్ధిదారుని 10శాతం వాటాగా క్రిందటి సంవత్సరం రేటు ప్రకారం రూ .1500/- జీ.మహేష్ సీడీఈ గద్వాల్ క్లస్టర్‌కు చెల్లించాలని, చెల్లించిన రూపాయలకు రసీదు పొందాలని తెలిపారు. పరికరం రేటు ఎక్కువ ఉన్నచో లబ్ధిదారుడే చెల్లించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. లబ్ధిదారులు తమ 10 శాతం వాటాను ఈ నెల 27 లోగా చెల్లించాలని సూచించారు.

కారు, బైక్ ఢీకొని.. ద్విచక్రవాహనదారుడికి స్వల్పగాయాలు

- ఆస్పత్రికి తరలింపు



నవతెలంగాణ - జోగులాంబ గద్వాల/ ధరూర్

కారు, బైక్ ఢీకొని.. ద్విచక్రవాహనదారుడికి స్వల్పగాయాలైన సంఘటన ధరూర్ మండల కేంద్రంలో సోమవారం చోటు చేసుకుంది. అటుగా వెళుతున్న ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి రోడ్డు ప్రమాదం విషయం తెలియ డంతో వెంటనే కారు దిగి ప్రమాదం జరిగిన ప్రదేశానికి వెళ్లి గాయపడిన వ్యక్తిని పరామర్శించారు. వాహనంలో ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వైద్యులతో ఫోన్లో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. రోడ్డు ప్రమాదంలో గాయపడిన వారిని ప్రత్యేక వాహనంలో దవాఖానకు తర లించి ఎమ్మెల్యే ఉదార స్వభావాన్ని చాటుకున్నారు. ఎమ్మెల్యే వెంట ఎంపీపీ విజయ్, వైస్ ఎంపీపీ రామకృష్ణ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించాలి

- అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన ప్రతి దరఖాస్తును ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ముసిని వెంకటేశ్వరులు అధికారులకు సూచించారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన 45 మంది ఫిర్యాదు దారులు తమ సమస్యల పరిష్కారం కోసం దరఖాస్తు చేసుకున్నారని తెలిపారు. ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులపై ప్రత్యేక దృష్టి సారించి వెంటనే జాప్యం లేకుండా జిల్లా అధికారులు పరిష్కరించాలని అన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన 45 దరఖాస్తులలో 2 ఆసరా పెన్షన్లు, 3 ధరణి సమస్యలతో పాటు ఇతర శాఖలకు సంబంధించినవి 40 ఆర్జీలు అందాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ డీ ఓ రాంచందర్, సంబంధిత శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

అన్నిరంగాల్లో మహిళలు రాణించాలి

- 29,30తేదీల్లో జిల్లా శిక్షణ తరగతులు
- ఐద్వా జిల్లా కార్యదరి ఏ. నర్మద

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని ఐద్వా జిల్లా కార్యదరి ఏ. నర్మద కోరారు. సోమవారం గద్వాల జిల్లా కేంద్రంలోముఖ్య కార్యకర్త ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐద్వా జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ సమాజంలో సగభాగం ఉన్న మహిళలకు సమాన హక్కులు కల్పించాలని అన్నారు. రాష్ట్రంలో నూతనంగా ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు ఆరు హామీలు ఇచ్చిందని , అందులో మూడు అమలు చేయడం అభినందనీయమని అన్నారు. హామీలు అమలు చేయాలని మహిళలకు నెలకు రూ. 2500 చెల్లించాలని, అర్హులైన మహిళలందరికీ డబల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలని, ఇంటి స్థలం ఉన్న పేద మహిళలకు నిర్మాణానికి రూ. 5 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో మహిళల పై వేధింపులు అఘాయిత్యాలు ఎక్కువయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మధ్యకాలంలో పెద్దపెల్లి జిల్లా సుల్తానాబాద్‌లో పసిపాపపై అత్యాచారం చేసి హత్య చేయడం దారుణం అన్నారు. భూపాలపల్లి జిల్లాలో రక్షణ కల్పించాల్సిన ఎస్ఐ తన తోటి సిబ్బంది మహిళా కానిస్టేబుల్‌ను లైంగికంగా వేధించడం సిగ్గు మాలిన చర్య అన్నారు. కేంద్ర ప్రభుత్వం మహిళల పట్ల చులకనభావం ఖాతూవా ఘటన, బల్కిస్ భానో లాంటి అనేక ఘటనలు జరిగిన కేంద్ర ప్రభుత్వం స్పందించకపోవడం సిగ్గుచేటని ఆగ్రహం వ్యక్తం చేశారు. బేటి బచావో.. బేటి పడావో అని నినాదాలు చేసుకుంటూ మహిళలను చిత్రహింసలు పెడుతున్నారని ఎద్దేవాచేశారు. ఐద్వా ఆధ్వర్యంలో మహిళలు, గృహిణులు, విద్యార్థులు , వ్యవసాయ కూలీలు ఎదుర్కొంటున్న సమస్యల పట్ల నిత్యం పోరాటం చేస్తుందని అన్నారు. గద్వాలలో జిల్లా స్థాయి శిక్షణ తరగతులను ఈ నెల 29, 30తేదీలలో నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ తరగతులలో గత మూడు సంవత్సరాల ఐద్వా ఉద్యమ కర్తవ్యాలను సమీక్షించుకొని భవిష్యత్‌లో మహిళా సమస్యల పట్ల మరిన్ని ఉధృత పోరాటాలు నిర్వహించడానికి ఈ తరగతులు నిర్వహిస్తున్నామని అన్నారు. మహిళలు సామాజికంగా ఆర్థికంగా, వివక్షత లేని సమానత్వం కోసం రాజలేని పోరాటాలు నిర్వహిస్తామ న్నారు. శిక్షణ తరగతులను జయప్రదం చేయడానికి అన్ని వర్గాల ప్రజలు, దాతలు సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో జయమ, ఉశనమ్మ , పద్మమ్మ, లక్ష్మి పాల్గొన్నారు.



నీట్ అవకతవకలపై .. సుప్రీంకోర్ట్ జడ్జీతో విచారణ జరిపించాలి

- విద్యార్థి సంఘాల నాయకులు



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

కేంద్ర ప్రభుత్వ నీట్ అవకతవకలను సీబీఐతో కాకుండా సుప్రీం కోర్ట్ జుడీషియల్ కమిటీ తో విచారణ జరిపించాలని పలు విద్యార్థి సంఘాలు డిమాండ్ చేశాయి. సోమవారం స్థానిక వైఎస్ఆర్ చౌక్‌లో విద్యార్థులు ధర్నా నిర్వహించి నీట్ విద్యార్థులకు న్యాయం జరిగేలా కేంద్ర ప్రభుత్వం బాధ్యత తీసుకోవాలని డిమాండ్ చేశారు. మోడీ తీసుకువచ్చిన జాతీయ విద్యా విధానం లోప భూయిష్టంగా ఉందని నీట్ పరీక్ష లో జరిగిన అక్రమాలకు ఈ విద్యా విధానం కారణం అని అన్నారు. నీట్ అక్రమాల వల్ల 24 లక్షల మంది విద్యార్థులు తీవ్రంగా నష్టపోయారని , నీట్ పరీక్షను రద్దు చేసి గతంలో మాదిరిగా వీటి నిర్వహణ రాష్ట్ర ప్రభుత్వాలకు అప్పగించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎస్‌యూఐ అధ్యక్షులు వెంకట్ ,యూఎస్ఎఫ్ఐ రాష్ట్ర నాయకులు రంగస్వామి,ఏఐఎస్ఎఫ్ నాయకులు ప్రవీణ్ పాల్గొన్నారు.

ఉపాధ్యాయులు పాఠశాలకు రావడం లేదని విద్యార్థుల ఆందోళన



నవతెలంగాణ - ధరూర్

ఉపాధ్యాయులు లేక బోధన సక్రమంగా సాగడం లేదని సోమవారం ధరూర్ మండలం ఓబులోనిపల్లి గ్రామం మండల పరిషత్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ఆందోళనకు దిగారు. వివరాల్లోకి వెళితే ధరూర్ మండలం ఓబులోనిపల్లి మండల పరిషత్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో 100 మందికి పైగా విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు.100 మంది విద్యార్థులకు హెచ్ఎంతో పాటు మరో ఉపాధ్యాయుడు ఉన్నారు. కొన్ని నెలలుగా హెచ్ఎం లీవ్ లోకి వెళ్లడంతో ఉన్న ఒక్క ఉపాధ్యాయుడితో గత విద్యా సంవత్సరం విద్యార్థుల చదువులు అంతంతే ముందుకు సాగాయని, గతంలోనే ఉపాధ్యాయుల సమస్యలపై విద్యాశాఖ అధికారులకు ఫిర్యాదు చేసినా పరిష్కారం కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఫలితంగా ఉపాధ్యాయులు లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం పాఠశాలలు ప్రారంభమై పదిరోజులకు కావొస్తున్న ఒక ఉపాధ్యాయుడితోనే పాఠాలు బోధిస్తున్నారని పేర్కొన్నారు. ఆ ఒక్క ఉపాధ్యాయుడు పాఠశాలకు రాకపోతే తమ పిల్లల చదువులు ఎలా సాగుతాయని విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పిల్లలు బడులు మానేసి పత్తి చేనులో పనికివెళ్లే పరిస్థితి నెలకొందని పేర్కొంటున్నారు. విద్యాశాఖ అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పాఠశాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించి విద్యార్థుల భవిష్యత్‌ను కాపాడాలని కోరుతున్నారు.

యువకుడి మృతి



నవతెలంగాణ - మదనాపురం

మదనాపురం మండలం అజ్జకోలు గ్రామానికి చెందిన నల్లబోతుల సత్యం తండ్రి గట్టన్న 24సంవత్సరాల యువకుడు బైక్ నడుపుతూ అదుపు తప్పి కింద పడడంతో మృతి చెందిన ఘటన సోమవారం చోటుచేసుకుంది. నలబోతుల సత్యం తండ్రి గట్టన్న ఫిర్యాదు మేరకు..ఎస్ఐ శేఖర్ రెడ్డి తెలి పిన వివరాల ప్రకారం.. నల్లబోతుల శేఖర్ ఆదివారం ఎర్రగట్టు మైసమ్మ దగ్గర దావత్ ఉందని స్నేహితులతో వెళ్లాడని పేర్కొన్నారు. దావత్ ముగిశాక సత్యం అజ్జకోలు గ్రామానికి వెళ్దామని తమ బైకును తీసుకొని అతివేగంగా నడి పాడని, రామన్ పాడు శివారులోని జగన్నాథరెడ్డి మలుపు దగ్గర అదుపు తప్పి కింద పడిపోవడంతో తలకు గాయమై అక్కడికక్కడే మృతి చెంది నట్లు పేర్కొ న్నారు. ఆయనకు వివాహం కాలేదని వెల్లడించారు. చిన్న వయ సులో చేతికి వచ్చిన సత్యం మృతితో కుటుంబసభ్యులు రోదనలతో మిన్నంటాయి.

ప్రజా భరోసాలో.. సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి

- రైతు, విద్య, ఉద్యోగ, వైద్య మహిళా సాధికారతే లక్ష్యంగా..
- పార్టీలకతీతంగా మూడేళ్లుగా సేవలు
- ప్రజా సేవలు చూసి టాస్క్ బాధ్యతలు ఇచ్చే అవకాశం



నవతెలంగాణ - మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

ప్రజాసేవే లక్ష్యంగా అనాథలను ఆదుకుంటూ... అభాగ్యులకు తోడ్పాటు అందిస్తూ... సమాజంలో



సగభాగం ఉన్న మహిళా సాధికారతకు కృషి చేస్తూ... ముందుకు సాగుతున్న కల్వకుర్తి నియోజకవర్గం వెల్దండ మండల పరిధిలోని చౌదరిపల్లి గ్రామానికి చెందిన ఐక్యతా ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి భరోసా కార్యక్రమాలు ఈ నియోజకవర్గ ప్రజలను ఆకట్టు కుంటున్నాయి. విద్య, వైద్యం, ఉద్యోగ, మహిళా సాదికారితతో పాటు మసీదు, చర్చీతో పాటు దేవాలయ కోసం ఆయన చేస్తున్న కృషి ఎనలేనిది. తాజాగా ఆయన సేవలను గుర్తించి ఇటీవల ఆయనకు టాస్క్‌లో ఒక ప్రముఖ బాధ్యతలను అప్పగించే యోచనలో తెలంగాణ ప్రభుత్వం ఉన్నట్లు విశ్వసనీయ సమాచారం.

కల్వకనిర్తి నియోజకవర్గ పరిధిలో ఐక్యతా





ఫౌండేషన్ అన్నా... సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి అన్నా తెలియని వారు ఉండరు. బడుగు బలహీన వర్గాలు, విద్యార్థులు, మహిళలు, యువతకు ఆయన సేవలు సుపరిచితం. ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి విద్య నిరుద్యోగ భరోసా కార్యక్రమాన్ని చేపట్టారు. 2023 జూన్ 6న మేఘా జాబ్ మేళా నిర్వహించారు. ఎస్, కానిస్టేబుల్ ఉద్యోగాలకు తగు శిక్షణతో పాటు అందుకని అవసరమైన పుస్తకాలు, బూట్లను సరఫరా చేశారు. పాఠశాలలో ఖాళీల దృష్ట్యా వాలంటరీ ఉపాధ్యాయుల ఏర్పాటు కోసం కృషి చేస్తున్నారు. అంతేగాకుండా విద్యార్థులకు ల్యాబ్‌ట్యాబ్‌లు అందజేశారు. పేద విద్యార్థుకు ఫీజులు సైతం చెల్లించాడు. విద్యార్థులకు ఆట వస్తువులను సైతం అందజేసి విద్యవ్యవస్థ బలీయం కోసం కృషి చేశారు. సుంకిరెడ్డి ఆరోగ్య భరోసా కింద కల్వకుర్తిలో ఆరు, ఆమన్‌గల్‌లో మూడు అంబులెన్సులను ఏర్పాటు చేశాం. ఈ అంబులెన్సుల ద్వారా గత ఏడాది 8వేల మంది లబ్ధి పొందారు. ఇప్పటికీ రెండు కల్వకుర్తిలో ఒకటి ఆమన్‌గల్‌లో కొనసాగుతున్నాయి. రోగాల బారిన పడిన వేలాది మందికి హైదరాబాద్ వంటి నగరాలకు తీసుకెళ్లి నాణ్యమైన వైద్యం అందజేస్తున్నారు.

జులై 18 నుంచి 28 వరకు శంకర నేత్రాల వారి సహకారంతో ఉచిత కంటి శుక్లాల ఆపరేష చేయబోతున్నాం. మేఘా హెల్త్ క్యాంప్ 2024 కల్వకుర్తిలో నిర్వహించబోతున్నారు. సమాజంలో సగ బాగం ఉన్న మహిళల కోసం మనం ఎంత చేసినా... తక్కువే అన్న బావన ఆయనలో ఉండేది. అందుకే మహిళా భరోసా పేరుతో వారికి అన్ని రకాల సహకారం అందించాలన్న ఆలోచనలో ఉన్నారు. అందుకే 2023లోనే వారికి కుట్టుమిషన్‌లో శిక్షణ ఏర్పాటు చేశాం. ఆర్థికంగా వారు నిలదొక్కుకోవాలంటే ప్రతి మహిళ ఏదో ఒక పనిలో నిమగ్నమై ఉండాలి. ముఖ్యంగా ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో వారికి ఇంకా అనేక కార్యక్రమాలు చేసి వారిని సమాజంలో గౌరవం దక్కేలా చేస్తాం. మన జిల్లాలో నూటికి 80 శాతానికి పైగానే వ్యవసాయం మీద ఆధార పడి ఉన్నారు. ప్రభుత్వం అన్ని వసతులు కల్పించినా వీరికి ఏదో ఒక లోటు ఉంటుంది. ముఖ్యంగా పకృతి వైపరిత్యాల వల్ల రైతులే కాదు మూగ జీవాలు సైతం చపోతాయి. విపత్తు వల్ల కుటుంబాలు రోడ్డున పడరాదన్న కారణంతో వారికి ఐక్యత ఫౌండేషన్ ఆదర్వర్యంలో సుంకిరెడ్డి రైతు భరోసా పేరుతో చేయూత అందిస్తున్నాం. ఇటీవల ఆమన్‌గల్ మండలం గౌరారం గ్రామాకి చెందిన నిట్ట పర్వతాలుకు చెందిన పాడి ఆవులు పిడుగు పాటుకు చనిపోయాయి. వారి కుటుంబానికి రూ. 25 వేలు ఇచ్చి వారిని ఆదుకున్నాం. సుంకిరెడ్డి దైవ బరోసా కింద కులమతాల కతీతంగా ఆయన అనేక దేవాలయను పునరుద్దరణ చేశారు. కొన్నిటిని కొత్తగా నిర్మాణం చేపట్టారు. గండీడ్ మండలంలోని హనమాన్ దేవాలయంను ఆయన రూ. ఐదు కోట్లతో నూతనంగా నిర్మించారు. ఇప్పటి వరకు 150 దేవాలయాలకు ఆర్థిక సహాయం అందించారు. చర్చీలు, ఈద్గాలు, మసీదులు ఇలా కుల మత రాజకీయాలకు అతీతంగా దేవాలయకు ఆర్థిక సహాయం అందజేశారు. ప్రభుత్వం నుంచి ఎటువంటి సహకారం లేకుండానే సొంత డబ్బులతో చేస్తున్న పనులను చేసి నియోజకవర్గ ప్రజలు ఔరా అని ప్రశంసలు కురిపిస్తున్నారు.

సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి చేస్తున్న సేవలను గుర్తించి ఆయనకు తెలంగాణ అకాడమీ స్కిల్ అండ్ నాలెడ్జ్‌లో ప్రాధాన్యత కల్గిన బాధ్యతలను ఇచ్చే అవకాశం ఉందని విశ్వసనీయ సమాచారం. అదే జరిగితే ఈ ప్రాంతంలో ప్రతి ఇంటికి ఉద్యోగ , ఉపాది అవకాశాలు లబిస్తాయని చర్చ జరుగుతోంది. ఆయన మొదట గిరిజనులు ఆతర్వాత మహిళలు, విద్యార్థుల కోసం ప్రధాన భూమిక పోషించాలని ఆయన తలస్తున్నారు. ప్రతి ఇంట్లో ఉపాధి, ఉద్యోగ కల్పనే లక్ష్యంగా ఆయన ముందుకు సాగుతున్నారు. టాస్క్ అవకాశం రాగానే ఆయన ఈ ప్రాంతంలో విద్య, ఉద్యోగ, మహిళ, రైతు, వైద్య తదితర రంగాలలో ఆయన సేవలు మరింత విస్తృత పరుస్తారన్న నమ్మకం ఈ ప్రాంత ప్రజల్లో ఉంది.





నోట్‌పుస్తకాల అందజేత

నవ తెలంగాణ - మదనాపురం

మదనాపురం మండలంలోని కొన్నూర్, ద్వారక నగరం, కొన్నూర్ పెద్ద తండాలో 1వ తరగతి నుంచి 10వ తరగతి వరకు చదువుకుంటున్న పేద బాలబాలికలకు కొన్నూర్ గ్రామానికి చెందిన గూడ్షా ఆయన తండ్రి దావలాష జ్ఞాపకార్థకంగా సోమవారం 1600 నోట్ పుస్తకాలను అందజేశారు. ఈ సందర్భంగా ఫ్రెండ్స్ యువజన సంఘం సభ్యులు మాట్లాడుతూ పేద విద్యార్థులకు ఎప్పుడూ తమ సంఘం తరుపున సహయ, సహకారాలు అందజేస్తామని తెలిపారు. చదువు మంచిగా చదువుకొని ఉన్నత స్థానాలలో తమ లక్ష్యాల వైపు అడుగులు వేయాలని సూచించారు. అదేవిదంగా 10/10 ఉత్తీర్ణత సాధించిన వారికి పై చదువుల కోసం ఫ్రెండ్స్ యువజన సంఘం అండగా ఉంటుందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు నందిమల్ల శ్రీనివాసులు, యూత్ సంఘం అధ్యక్షులు కృష్ణ, ప్ర ధాన కార్యదర్శి బాలరాజు, కుర్మన్న, మహేష్, మొగిలన్న, బాల్మియ, అజీజ్, చాంద్ పాషా, శాలిమియ, అశోక్, రాజు, అశన్న, ఖాజా ఆయా పాఠశాలల ఉపాధ్యాయ సిబ్బంది, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

హార్ట్ సర్జరీ చేయించుకున్న.. వ్యక్తిని పరామర్శించిన జిల్లెల చిన్నారెడ్డి



పతెలంగాణ - వనపర్తి రూరల్

పెద్దమందడి మండలానికి చెందిన ఆర్టీసీ ఉద్యోగి పద్మనాభం ఇటీవల నిమ్స్ ఆస్పత్రిలో హార్ట్ సర్జరీ చేయించుకున్నాడు. ఈ విషయం తెలుసుకున్న రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జిల్లెల చిన్నారెడ్డి సోమవారం ఆసుపత్రికి వెళ్లి ఆయన్ని పరామర్శించారు. అనంతరం కుటుంబ సభ్యులతో మాట్లాడి అధైర్య పడవద్దు అండగా నేనుంటానని వారికి మనో ధైర్యాన్ని ఇచ్చాడు. ఆసుపత్రి వైద్యులతో మాట్లాడి మెరుగైన చికిత్స అందించాలని కోరారు.

పాదయాత్ర

వనపర్తి రూరల్ :



వర్యావరణ పరిరక్షణకు వనపర్తి పట్టణానికి చెందిన సాగర్ సొసైటీ అధ్యక్షులు కృష్ణ సాగర్ అల్లంపూర్ నుంచి హైదరా బాద్ వరకు పాదయాత్ర చేస్తూ పర్యావరణ పరిరక్షణకు కృషి చేస్తూ భవిష్యత్తులో భావితరాల పిల్లలు బాగుండాలని రోడ్డుకి ఇరు వైపులా మొక్కలు నాటుతూ విద్యా ర్థులకు ప్రజలకు అవగాహన కల్పించే కార్యక్రమాన్ని శనివారం నుంచి మొదలుపెట్టారు. మంగ ళవారం పెబ్బేర్ లో ఉదయం ప్రారంభమై రాత్రికి వనపర్తికి చేరుకొని బుధవారం ఉదయం మర్రి కుంట ఏకో పార్క్ నుంచి పాదయాత్ర ప్రారంభ మవుతుంది. ఈ కార్యక్రమానికి మార్నింగ్ వాకర్స్ వనపర్తి జిల్లాలోని అన్ని రంగాల్లో పనిచేస్తున్న స్వచ్ఛంద సేవ సంస్థలు పర్యావరణ ప్రేమికులు జిల్లా ప్ర జలు విద్యార్థులు పాదయాత్రకు మద్దతు ఇవ్వాలని కోరారు.